భారతదేశానికి అమెరికా సహాయం -3వ పేజీ

ఆంధ్రపత్రిక

నైజాంకు మధ్యభారత ముస్లిం మంత్రి హెచ్చరిక -2వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No. M. 2118 Vol. 35 No. 117 WEDNESDAY 28th JULY 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

బెర్లిన్ సమస్య: రష్యాపై బ్రిటన్ అమెరికాల ప్రతిక్రియ

పశ్చిమజర్మనీనుంచి సోవియెట్ జర్మనీకి రైళ్లరాకపోకల రవాణాల బంద్

భారతదేశానికి సాంకేతిక విద్యలు చాల అవసరం

విద్యార్థులసభలో వేవెల్ ప్రసంగం

లండన్, జులై 26: "భారతదేశంలో న్యాయవాదులు, విద్యావంతులు చాలమంది ఉన్నారు. ఇప్పుడు దేశానికి నిజానికి కావలసినది వ్యవసాయ శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, వైద్యులు. ఇండియాలో ఆహారసమస్యను తప్పకుండా పరిష్కరించవలెను. అది అసాధ్యమయిన పనికాదు. దేశములోని నిరక్షరాస్యతను తొలగించటమే విద్యావిధానంలో ప్రధానాంశంగా పరిగణించటం, ప్రస్తుతానికి మటుకు జరగకూడదు. ఇప్పుడు దేశానికి ముఖ్యంగా కావలసినది సాంకేతిక విద్యలే." అని ఇండియా మాజీవైస్రాయి లార్డ్ వేవెల్, ఈవేళ ఇక్కడ జరిగిన భారతవిద్యార్థి సంఘ వసతిగృహ వార్షికోత్సవంలో ప్రసంగించాడు.



లార్డ్ వేవెల్ భారతదేశ విభజనను గురించి ప్రస్తావిస్తూ, దేశవిభజన విచారకరమేకాని అప్పటి మానసిక పరిస్థితులను బట్టి అది తప్పనిసరి అయిపోయినదనీ, దానివలన చివరకు మేలే కలగవచ్చుననీ, అన్నాడు. భారతదేశం స్వపరిపాలన పొందినతరువాత నైతికంగానూ, ఇతర విషయాల్లోనూ, చెప్పుకోతగిన అభివృద్ధి పొందినదని ఆయన ప్రశంసించాడు.

సమావేశానికి లండన్‌లోని రాయబారుల కార్యాలయోద్యోగులు, మద్రాసు విశ్వవిద్యాలయోపాధ్యక్షుడు సర్ ఆర్కాటు లక్ష్మణస్వామి మొదలయిన ప్రముఖులు విచ్చేశారు. లక్ష్మణస్వామి మొదలియార్ గారు ప్రసంగిస్తూ, ఇండియాలో ప్రారంభమయిన బ్రహ్మాండమయిన విద్యావిషయిక సంచలనం సక్రమంగా కొనసాగటానికి విదేశాలకు వెళ్లిన విద్యార్థులు తోడ్పడగలరని వారి మాతృదేశం ఎదురు చూస్తున్నదని అన్నారు.

సింధు హైకోర్టులో సిడ్నీ కాటన్ దావా కొట్టివేత

కరాచీ, జులై 26: అనుమతిలేకుండా ఇండియా భూభాగంమీదుగా కరాచీ నుండి హైదరాబాదుకు రాకపోకలు జరిపిన సిడ్నీకాటన్, తాను హైదరాబాదుకు 'మందులు' సప్లయి చేయకుండా పాకిస్తాన్ ప్రభుత్వం ఆటంకపరుస్తున్నదనీ, అందువల్ల పాకిస్తాన్ ప్రభుత్వం ఆ పని చేయకుండా ఇంజంక్షన్ ఉత్తరువు నివ్వవలెననీ, సింధు హైకోర్టులో ఒక దరఖాస్తు దాఖలుచేశాడు. ఆ దరఖాస్తును సింధు హైకోర్టు న్యాయాధిపతి జస్టిస్ ఓఝల్లా వాదవిచారించి, కాటన్ దరఖాస్తును కొట్టివేసి, ఉభయపక్షాల ఖర్చులను అదే పెట్టుకోవలెనని తీర్పు ఇచ్చాడు.

కాటన్ తరపున ఆతని న్యాయవాది కోర్టుకు హాజరైనాడు. హైదరాబాదుకు సరాసరి ఎగరవద్దని పాకిస్తాన్ ప్రభుత్వం ఇచ్చిన ఆజ్ఞలను కాటన్ ఉల్లంఘించటం వలన అతని తరపున పాకిస్తాన్ ప్రభుత్వముపై ఇంజంక్షన్ ఉత్తరువునివ్వ నవసరం లేదని ప్రభుత్వ న్యాయవాది చేసిన వాదానికి న్యాయాధిపతి అంగీకరించి పై విధముగా నిర్ణయించాడు.

ఈకేసులో తాము సమర్పించిన స్టేట్‌మెంట్‌లో కొన్ని సవరణలు చేయనీయవలసినదని కాటన్ న్యాయవాది మరొక దరఖాస్తు దాఖలుచేసుకున్నాడు. ఈదరఖాస్తు విషయమై పాకిస్తాన్ ప్రభుత్వానికి నోటీసు నివ్వవలెనని కోర్టువారు నిర్ణయించారు.

బీరార్‌లో ఇద్దరు సాయుధ రజాకార్ల అరెస్టు

నాగపూరు, జులై 26: బీరార్‌లోని బాసిం తాలూకాలో రాజగాం వద్ద కాపలా ఉన్న పహారా పోలీసులు గత వారం ఇద్దరు సాయుధ రజాకార్లను అరెస్టుచేసి మిలటరీ అధికారుల కప్పగించిరి.

ఉత్తరాంధ్ర జిల్లాలలో వర్ష సూచనలు

చెన్నపురి, జులై 27: 29-వ తేదీ ఉదయం లోపుగా తూర్పు, పశ్చిమ, గోదావరి, కృష్ణ జిల్లాలలో విపరీత వర్షం, విశాఖ జిల్లాలో ఒక మాదిరి వర్షం కురిసే సూచనలు కనబడుతున్నట్లు నేటి వాతావరణ ప్రకటన తెలుపుచున్నది.

కొత్తరకం మూడవ తరగతి రైలుపెట్టె

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ కంపెనీలో తయారు

బెంగుళూరు, జులై 26: "హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు" వారు నేడు తమ కర్మాగారంనుండి ఒక క్రొత్తరకపుమూడవ తరగతి రైలుపెట్టెను తయారుచేసి వెలువరించిరి. ఇది త్వరలో పట్టాలపైకెక్కగలదు. రైల్వేడోర్డువారు కోరిన 100 పెట్టెలలో ఇది మొట్టమొదటిది.

దీని ప్రత్యేక లక్షణములు పూర్తిగా లోహనిర్మితమైనది. అధికకాలంమన్నును: బలమైనదేకాని బరువు తక్కువ; నిరపాయకరమైనది; లోపల ఏలక్ట్రిక్ ఫాన్‌లు, నీటి సౌకర్యములు, అద్దములు మున్నగునవి గలవు; కూర్చొనుటకు, నిద్రపోయుటకు హాయిగా ఉండును. ఇట్టిపెట్టెలు ఎక్కువగా తయారు చేయవలెనని ఆ కంపెనీ ఉత్సహించుచున్నది.

రష్యాకు పంపవలసిన ఆక్షేపణపై లండన్‌లో ప్రధాన సంప్రతింపులు

లండన్, జులై 27: పాశ్చాత్య మిత్రమండలి ఆక్రమిత బెర్లిన్‌నగర భాగంపై సోవియట్ రష్యా దిగ్బంధము ప్రయోగించినందులకు ప్రతిక్రియగా, బ్రిటన్ అమెరికాలు, ఆంగ్లో-అమెరికన్ ఆక్రమిత జర్మనీనుండి సోవియట్ ఆక్రమిత జర్మనీకి గుడ్సు రైళ్లరాకపోకలను నేటితో బందు చేసినవి. ఇక బ్రిటిష్, అమెరికన్ ఆక్రమిత జర్మనీగుండా, పడమటి యూరప్‌నుంచి, సోవియట్ జర్మనీకి వస్తువుల రవాణా సాగకుండా పోతుంది. కాని తూర్పు యూరప్ దేశాలనుంచి, సరాసరి పడమటి యూరప్‌కు బ్రిటిష్ అమెరికన్ ఆక్రమిత జర్మనీ ద్వారా వస్తురవాణా రైళ్ల రాకపోకలు నిరాటంకముగా సాగవచ్చు. సోవియట్ జర్మనీనుంచి, ఆంగ్లో-అమెరికన్ జర్మనీకి, తద్వారా పడమటి జర్మనీకి, తూర్పు యూరప్‌నుంచి ఆంగ్లో-అమెరికన్ జర్మనీకి మాత్రమే వస్తురవాణా వ్యాపారం స్థంభించిపోతుంది.

అగ్రరాజ్య చతుష్టయం తాలూకు రవాణా సంస్థనుండి, సోవియట్ రష్యా నైదొలగుట, వాగన్ల కొరతయేర్పడుట, సోవియట్ సరిహద్దుపైన క్రాసింగ్ గేట్లు అనేకం మూసివేయబడుట యీ కారణము వల్లనే, గుడ్సురైళ్ల రాకపోకలు బందు చేయబడినవని, బ్రిటిష్ ఉద్యోగి ఒకడు అనెను.

పడమటి జర్మనీపై రష్యా దిగ్బంధంఅమలులో ఉండేంతకాలమూ గూడ్సురైళ్ళ రాకపోకలపై యీ ఆంక్షగూడా అమలులో ఉండునని ఫ్రాంక్‌ఫర్టులోని అభిజ్ఞులు అభిప్రాయపడుచున్నారు.

బ్రిటిష్ విదేశాంగమంత్రి ఎర్నెస్ట్ బెవిన్ యీమధ్యాహ్నం రష్యా వ్యవహారములలో నిపుణులైన అమెరికన్ ప్రతినిధులను కలుసుకొని, బెర్లిన్ ప్రతిష్టంభనపై రష్యాకు పంపదలచుకొన్న క్రొత్త ఆక్షేపణ పత్రమును గురించి వారితో ఆలోచించెను. బెర్లిన్ పరిస్థితి విదేశాంగ మంత్రి బెవిన్ యీఉదయం బ్రిటిషు మంత్రివర్గమునకు ఎరుకపరచినట్లు తెలియుచున్నది.

బ్రిటిష్ ఆక్రమిత జర్మనీ మిలిటరీ గవర్నర్ సర్ రాబర్ట్సన్ యీవేళ లండన్‌కు వెళ్లుచున్నారు. బెర్లిన్ సమస్యపై రష్యాకు పంపదలచిన ఆక్షేపణపత్రమునకు సంబంధించి, పశ్చిమ మిత్రమండలి ప్రతినిధులు జరుపు సమాలోచనలలో పాల్గొనుటకే, యీయన లండన్ వెళ్లుచున్నాడు. ఆక్షేపణ పత్రమును, అమెరికన్ ప్రతినిధులు, (బిడిల్ స్మిత్

(2-వ పేజీ చూడుడు)

కాశ్మీర్ యుద్ధరంగ పరిశీలనకై మధ్యవర్తి సంఘసభ్యుల ప్రయాణం

చకోరీరంగంలో శత్రుదాడుల వైఫల్యం

న్యూఢిల్లీ, జులై 26: కాశ్మీర్ రంగంలో సైనిక పరిస్థితులను గమనించటానికి ఈవేళ బయలుదేరవలసిన కాశ్మీర్ మధ్యవర్తి సంఘానికి చెందిన అగ్రేసరులు, వాతావరణ పరిస్థితులు అనుకూలంగాలేనందున నిలిచిపోయినారు. వాతావరణం అనుకూలంగా ఉన్నట్లయితే వీరు రేపు కాశ్మీరువెళ్లి, ఒక వారంరోజులపాటు అక్కడ ఉండి సైనికపరిస్థితులను పరిశీలిస్తారు. కాశ్మీరుకువెళ్లే అగ్రేసరదళంలో ఈ కిందివారు సభ్యులు: మేజర్ ఫ్రాన్సిస్‌స్మిత్ (అమెరికా ప్రతినిధికి సలహాదారు); హోగ్రేఫ్ (బెల్జియం ప్రతినిధికి ప్రత్యామ్నాయం); రిచర్డనిమాండ్స్ (మధ్యవర్తిసంఘ కార్యాలయోద్యోగి).

మధ్యవర్తిసంఘం ఈవేళ నూడు గంటలసేపు చర్చించినది. ఈసంఘం జులై 30వ తేదీన కరాచీకి వెళ్లవలెనని నిర్ణయించబడినది.

మధ్యవర్తి సంఘసభ్యులు నేటి సాయంత్రం ఇండియా సహాయప్రధాని సర్దార్ పటేల్ ఇంటికివెళ్లి ఆయన్ను కలుసుకున్నారు. వారికక్కడ తేనీటివిందు జరిగినది.

యుద్ధరంగం

అదనపు బలాలను తెప్పించుకొని చకోరీరంగంలో శత్రువులు కొంచం ఉధృతం కనపరస్తున్నారని ఇండియా రక్షణ మంత్రి కార్యాలయ ప్రకటన నేడు తెలియజేస్తున్నది. 25 పౌనుల బరువుగల గుళ్లను వేల్చే ఫిరంగులతో చాలామంది పఠాసులు పాకిస్థాన్‌సైనికులు కలిసి 23 వ తేదీన చాకోరీకి వాయవ్యంగా ఉన్న మన స్థావరమీద దాడిచేశారు. శత్రువులు మనకన్నా ఎక్కువగా ఉన్నప్పటికీ మన సైనికులు తీవ్రంగా ప్రతిఘటించి, 200 మందికిపైగా శత్రువులను చంపివేశారు. అందులో ఇద్దరు ఆఫీసర్లు, ఒక దళాధిపతి ఉన్నారు. శత్రు ఫిరంగి ఒకటి నాశనం చేయబడింది. ఒక బ్రెన్ గన్, ఇతరసామగ్రి పట్టుబడినవి.

టిత్‌వాల్‌రంగంలో మన అగ్రస్థావరాలపై శత్రువులు దాడిచేయ ప్రయత్నించి తిరిగి కొట్టబడినారు. జోజిలా కనుమ దగ్గర శత్రుఫిరంగుల నోళ్లు మూయించబడినవి. ఝుంగార్, పూంఛ్‌రాంగాల్లో గస్తీ చర్యలు జరుగుతున్నవి.

పాకిస్థాన్‌లో కట్టుకథలు

కాశ్మీర్‌లో తమపరాజయాలయిన పఠాన్ దుండగీళ్ళు విశేషంగా విజయాలు సంపాదిస్తున్నారని, పాకిస్థాన్ పత్రికలు కట్టుకథలు ప్రచారంచేసి జనాన్ని మభ్యపెట్టి ప్రయత్నిస్తున్నవి. వీటిని ఈవేళ భారతీయోద్యోగి ఖండించాడు.

జోజిలాకనుమను దుండగీళ్ళు ఆక్రమించుకున్నారనీ, మనసైన్యాలు ఝుంగార్ నువదలిపెట్టినవనీ, లడఖ్‌లోయలో ఒకబాంబర్ విమానాన్ని దుండగీళ్ళు కూల్చివేశారనీ, ఆ పత్రికలు ప్రచురించిన వార్తలను మనఉద్యోగి ఖండించాడు.

జమ్మూకు కొందరు సభ్యుల ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 27: కాశ్మీర్ మధ్యవర్తిసంఘ సభ్యులు కొందరు ఈ ఉదయం జమ్మూకు ప్రయాణమై వెళ్లారు. మిగతా సభ్యులు 30-వ తేదీన బయలుదేరుతారు.

డచ్చి - ఇండోనీషియా సామరస్య సమాలోచనలలో ప్రతిష్టంభన

సమితికి మధ్యవర్తిసంఘ స్పష్టీకరణ

లేక్ సక్సెస్, జులై 26: డచ్చివారికీ, ఇండోనీషియన్ రిపబ్లికనులకూ సామరస్యం కుదర్చవలెనని యత్నిస్తున్న ఐక్యరాజ్య మధ్యవర్తి సంఘం తమ ప్రయత్నములు ప్రతిష్టంభనంలో పడినట్లే కనిపిస్తున్న పని భద్రతామండలికి తెలియజేసినది.

ఉభయులలో ఎవరో ఒకరు, అరతేలవారికి సమ్మతంగా ఉండేటట్లు ఐక్య ఇండోనీషియా స్థాపనకు "ఇదిగో మా కార్యక్రమం" అని స్పష్టంగా నిర్దేశిస్తూ ముందుకు రాకపోతే, సంభాషణలు ఇక కొనసాగించడం అసంభవమని మధ్యవర్తి సంఘం తెలియజేసినది.

సి.పి. రాష్ట్రంలో పోలీసుల జాగ్రత్తలు

నాగపూరు, జులై 26: సి. పి. బీరార్ రాష్ట్రంలో నైజాంసంస్థానవారులుగా అనుమానింపబడిన వారిని, రాష్ట్రపోలీసులు వేటాడి పట్టుకుంటున్నారు. గతశని, ఆదివారాలలో పోలీసులు కొందరు అనుమానాస్పదులను, అంటే బీపనో పాధి ఎక్కడనుండి వస్తున్నారో తెలియని వారిని, నైజాంకు అనుకూల ప్రచారం చేస్తున్నారని రూఢి అయిన వారిని అరెస్టుచేసే నిమిత్తం చాలా ప్రదేశాలను గాలించిరి.

డెమాక్రెటిక్ పార్టీ ప్రముఖులతో ట్రూమన్ అధ్యక్షుని సమాలోచన

శాసనసభలసంయుక్తసమావేశంలో చేసే ప్రతిపాదనలపై అధ్యక్షుని చర్చ

వాషింగ్టన్, జులై 26: రేపు తాను కాంగ్రెసువారికి స్వయముగా అందజేయనున్న సందేశమును పరిశీలించుటకు ప్రెసిడెంటు ట్రూమెను కాంగ్రెసు సందిలి డెమాక్రెటిక్ పార్టీ నాయకులను "వైట్ హౌసు"కు పిలిపియకొనెను. ఈ కాంగ్రెసులో రిపబ్లికనులకు సంఖ్యాబలము హెచ్చుగా కలదు. కాంగ్రెసు సభ—సెనేటు, ప్రజాప్రతినిధి సభ—నేడు జరుగునట్లు ఆయన నిర్ణయించెను.

వైట్ హౌసులో సెనేటు, ప్రజాప్రతినిధి సభ డెమాక్రెటిక్ పార్టీ నాయకుల సభ నిర్ణయము లేమియు చేయలేదని ప్రజాప్రతినిధి సభ స్పీకరు జోసెఫ్ మార్టిను విలేఖరులతో చెప్పెను. తరువాత ఆయన ప్రజాప్రతినిధి సభకు వెళ్లి సభను ఉపక్రమించెను. సెనేటులో 96 మంది సభ్యులు హాజరు చెప్పిరి. 11 నిమిషములు జరిగిన మీదట సభ రేపటికి వాయిదాపడెను.

ప్రజాప్రతినిధి సభవారు ట్రూమెను గావింపగల సూచనల విషయమై అనేక ఉపన్యాసములను నావకాశముగా వినిరి. ద్రవ్యోల్బణమును అరికట్టు చర్యలను, గృహనిర్మాణ చర్యలను, పౌరహక్కులకు సంబంధించిన చర్యలను, ప్రెసిడెంటు ట్రూమెన్ ప్రతిపాదించునని, ఇతర బిల్లులను విచారింపవలసినదని కోరునని తెలియుచున్నది.

ద్రవ్యోల్బణము నరికట్టుటకు అగ్రయత్నము సూచించు చర్యలను తాము త్రోసివేసెదరని రిపబ్లికనులు కోపావేశముతో చెప్పిరి. తమ అభ్యర్థి గవర్నరు థామస్ డ్యూయీ అగ్రయత్నము డెసునప్పుడు తమ విధానమును తాము కొనసాగింతురని వారు చెప్పిరి.

త్వరలో ఎన్నిక జరుగనున్న సమయమున ప్రెసిడెంటు ట్రూమెను కాంగ్రెసును సమావేశ పరుచుటను వారు గర్హించిరి. ట్రూమెను హేయమగు పార్టీ రాజకీయములనవలంబించుచుండెనని వారనిరి.

స్థానిక శాఖామాత్యులు కల్లూరి చంద్రమౌళిగారు 27 నమద్రాసులో బయలుదేరి మూడురోజులు సేలం జిల్లాలో పర్యటనచేసి 1వ తేదీకి మద్రాసుచేరెదరు.



బెర్నార్డ్ షా 92-వ జన్మదినం

సుప్రసిద్ధ ఆంగ్ల నాటకకర్త

ఎయట్ సెంట్ లారెన్స్ (ఇంగ్లండు), జులై 26: ప్రపంచ ప్రఖ్యాతినార్జించిన ఐరిష్ నాటకరచయిత జార్జి బెర్నార్డుషా 92 వ జన్మదిన సందర్భములో నేడు బ్రిటిషు పత్రికలన్నీ "ఇది చాల సుదిన"మని ఆయనను ప్రశంసించినవి. జన్మదినోత్సవాలంటే అసహ్యించుకొనే బెర్నార్డుషా మాత్రం "తన మామూలు దినచర్య కినాడు గూడ ఏమీ మార్పుచేయబోవడం లే"దని ఇక్కడ ఆయన స్వగృహంనుండి ఒక ప్రకటన వెలువడినది. ఒక వారంనుండీ ఆయనకు జన్మదిన బహుమతులు, సందేశాలు విరివిగా వస్తున్నవి.

ప్రసిద్ధుడైన ఈ వృద్ధరచయిత, ఇంకా తన అభిప్రాయములను, ఊహలను పత్రికలలోనూ, ఉత్తరాలలోనూ ప్రకటిస్తూనే ఉన్నాడు. ఈమధ్యనే ఆయన ఒకనాటకం వ్రాసెనుగానిఅదిఇంకాప్రదర్శింపబడలేదు.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపై రౌండుటేబుల్ చర్చల ఆవశ్యకత

నెటాల్ సంస్థలేఖకు యూనియన్ మంత్రి నిరర్థక సమాధానం

డర్బన్, జులై 26: రౌండుటేబిలుసభ జరుపు అవకాశమునుగూర్చియు, ద. ఆఫ్రికా భారతీయులకు సంబంధించిన యితర విషయములనుగూర్చియు చర్చించుటకు ఒక రాయబారమును కలిసికొనవలెనని నేటాలు భారతసంస్థవారు ద. ఆఫ్రికా దేశాంగ మంత్రికి ఒక లేఖ వ్రాసియుండిరి. ఈ లేఖకు మంత్రి డా॥ డాంగ్సు సమాధానము పంపెను. ద. ఆఫ్రికా ఆంతరంగిక విషయాలు చర్చింపబడనియెడల యూనియను ప్రభుత్వము, ఇండియా పాకిస్థాను ప్రభుత్వ ప్రతినిధులమధ్య రౌండుటేబిలు సమావేశము జరుగుటకు ఆక్షేపణ లేమియు లేదని తెలిపెను.

ద. ఆఫ్రికా భారతీయులు తమ క్షేమలాభములకు సంబంధించిన విషయములను ప్రభుత్వమువారికి తెలుపుకొనుటకు ఈభారతసంస్థ ఆర్థికమైనదను అభిప్రాయమును మంత్రి వెల్లడించెను. నిర్ణీతమైన తేదీన ఈ సంస్థ రాయబారవర్గమును కలిసికొనుటకు ఆయన అంగీకరించెను. ఏవిధముగనైనప్పటికి భారతీయులు తనతో చర్చింపగోరు విషయము లేవో తెలుపవలెనెను.

ఈ లేఖలోని విషయములను నేటాలు భారతసంస్థవారు ఆదివారయునాడు చర్చించెదరు.

అ. ప్రె.

హైదరాబాద్‌నగరంలో మందుగుండు గిడ్డంగి స్వాధీనం

నైజాం ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, జులై 26: హైదరాబాదు నగర మధ్యంలో ఉన్న రహస్యాయుధశాలలపై దండెత్తి నేడు అనేక రివాల్వరులను, తూటాలను, గన్‌కాటన్ స్లాబులను 3 డజన్ల చిన్నచిన్న బాంబులను పట్టుకున్నామని నైజామ్ సి. ఐ. డి. పోలీసుల ప్రత్యేకశాఖవారు నేడు ప్రకటించిరి.

ఆయుధములను పట్టుకొనక ముందే, రెండురోజులక్రిందట 4 సుమ విధ్రోహులను పట్టుకున్నామనీ, నేడు మరి ఇద్దరు విధ్రోహులను అరెస్టుచేసితిమనీ కూడవారు ప్రకటించిరి. సంస్థానంలో ప్రస్తుతంలేని సంస్థానకాంగ్రెసు నాయకులతో తమకు సంబంధమున్నదనీ, తమ ఆయుధములన్నీ భారత యూనియన్ ప్రాంతములనుండి వచ్చినవేననీ అరెస్టయినవారు ఒప్పుకొన్నారట.

కొత్త ఫ్రెంచి మంత్రివర్గం

బ్లం ఉపప్రధాని: షూమన్ విదేశమంత్రి

పారిస్, జులై 27: ఫ్రాన్సు నూతన ప్రధాని ఆండ్రీమేరీ తనమంత్రివర్గ సభ్యుల పేర్లను ప్రెసిడెంట్ ఆరియోల్‌కు అందజేశాడు:

స్టేట్‌మంత్రులు: హెన్రీ క్వెయిల్లీ (రాడికల్) పాల్ రామాడీర్ (సోషలిస్టు), ఆర్థికశాఖ: పాల్ రెనాడ్ (స్వతంత్ర పరిశీలకుడు); జాతీయ రక్షణ రెనీ మేయర్ (రాడికల్); దేశీయశాఖ: జూల్స్‌మోక్ (సోషలిస్టు) పరిశ్రమలు: రాబర్ట్‌లకోస్టీ (సోషలిస్టు) వ్యవసాయం: పీరీఫ్లిమిన్ (రాడికల్) పబ్లిక్ వర్క్స్: క్రిస్టియన్ పినియో, (సోషలిస్టు) కార్మికశాఖ: డెనియల్ మెయర్ (సోషలిస్టు) "పెటరన్స్" శాఖ: ఆండ్రీ మోర్నెట్ (రాడికల్) వలసశాఖ: పాల్ కాస్టీ (ఫ్లోరెట్) న్యాయశాఖ: రాబర్ట్ విక్టార్, విద్యాశాఖ: యోన్. డెల్లాన్ (రాడికల్) పునర్నిర్మాణం: రెనీకోటీ ఆరోగ్యశాఖ: పీర్మీటర్ (రిపబ్లికన్) స్టేట్ సెక్రటరీలు: లంతి, తపాలా: పెలిఫోన్‌శాఖ: యుజినీ థామస్ (సోషలిస్టు) ఉపప్రధానులు: పీరీ హెన్రీ క్లైజెన్; లియాన్‌బ్లం. విదేశశాఖ: రాబర్టు షూమన్ యుద్ధశాఖ: జాహెనన్ డ్రూఫ్రజ్ (రాడికల్)

విఠల్ రెడ్డిగారి నిరశనవ్రతం

ఔరంగాబాద్ సెంట్రల్ జైలులో డిటెన్యూ

ఔరంగాబాద్, జులై 25: స్థానిక సెంట్రల్ జైలులో డిటెన్యూగా ఉన్న విఠల్ రెడ్డిగారు నిన్నటినుండి నిరశనదీక్ష వహించినట్లు తెలిసినది. వీరు కామారెడ్డిలో వకీలువృత్తిలో వున్నవారు 11 మాసములనుండి డిటెన్యూగా ఉన్నారు. తమ నేరమేమో కోర్టులో విచారణ చేయించవలసిందని వీరు కోరుచున్నారు. ఇందుకొరకు వీరు మొదటినుండీ ప్రయత్నించుచునే ఉన్నారు. హెబియస్ కార్పస్, పిటీషన్ పెట్టుకొనుటకు ప్రస్తుత హైదరాబాద్ రక్షణ నిబంధనల ననుసరించి అవకాశము లేకుండుటచే ప్రధానికి విన్నపము పంపుకొనిరి. తమ విన్నపమాలకించనిచో నిరాహారదీక్ష పూనెదననికూడ తెలిపిరి. దానికి సమాధానము రానందున మరొక సారి విన్నపముంపి, నేడు దీక్షకు పూనుకొనిరి.

ఒ. వి.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ ఆషాఢ బు॥ సప్తమి
1948 సం॥ జూలై 28 బుధవారం
బు॥ సప్తమి గా 11-3 తే 10-34 వ
బు॥ అష్టమి జూలై 29 గురువారం
సు॥ అష్టమి రా12-0 అర్వా ప12-29 వర్జ్యం
ప 8.9 ల 9-53 కు.

ఆంధ్రపత్రిక
సర్వధారి సం॥ ఆషాఢ బు॥ సప్తమి, బుధవారం

రిజర్వుబ్యాంకు వార్షికనివేదిక

(భాష్యం)

యుద్ధకాలమున అమితద్రవ్య చలామణివల్లను, యుద్ధానంతరము మిత చలామణివల్లను ఏర్పడు విషమ ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలను పరిష్కరించుట ఏ దేశమునందును, ఎట్టిప్రభుత్వము నకును సాధ్యముగాదు. యుద్ధ కాలమునకు, సంగ్రామావసరము లకు తగినట్లు మార్పుచెందిన ఆర్థిక వ్యవస్థను శాంతికాలమునకు, ప్రజ లజీవితావసరములకు తగినట్లుగ తిరిగి మార్చుట యుద్ధమును జయించుటకంటె కష్టమైనకార్య ము. ప్రభుత్వదూరదృష్టి, నిర్మాణ శక్తి, వ్యవహారపటుతలేగాక ప్రజలశక్తి సామర్థ్యములు, సహకారము, సహకారతత్వముల పైననే ఈ సమస్యా పరిష్కారము హెచ్చుగ ఆధారపడియుండును. యుద్ధానంతరములకు తగినట్లు, శీఘ్రముగ వివిధ కార్యకలాపములు కొనసాగిన విధముగ శాంతికాల మున కొనసాగవు. యుద్ధకాలమున ప్రజలందరి, వారు ఏ తరగతికి చెందినవారైనను, ఏ వర్గస్థులైనను ఒకే లక్ష్యముతో, ఆ లక్ష్యసిద్ధికి తదేకదీక్షతో ఐకమత్యముతో పని చేయుదురు. ఆలక్ష్యము సిద్ధించిన అనంతరము, తిరిగి ఆయాతరగతు లకు చెందినవారు, ఆయావర్గ ములకు చెందినవారు తమ విభిన్న, పరస్పర విరుద్ధలక్ష్యముల సాధనకు ప్రయత్నింతురు. ప్రభుత్వములు హెచ్చుగా ఈవిరుద్ధ లక్ష్యముల సమన్వయము చేయుటకు ఈ విభిన్నవిధాన సముల ను సరకము చేయుటకును ప్రయత్నించును. ఆ ప్రయత్నములు ఎన్నటికిని ఫలింపవు. కనుక నిత్యజీవన క్షణలు, దేశమున అశాంతి ప్రబ్బ లు అనివార్యమగును.

ప్రపంచదేశము లన్నింటికంటె ధనవంతమైన అమెరికాయందేమి, అతి బీదదేశములైన చైనా, భారత దేశములందేమి పరిస్థితులు ఇదే విధముగ ఒకేవిధముగ నున్నవి. ధరలు విపరీతముగ పెరిగిపోవు చున్నవి. సామాన్యప్రజల సంపాదన పరిమితమైనది. హెచ్చు ధరలలో తమకు కనీస జీవితావసరముల పొందజాలకుండిరి. ఇట్టి కిని అమెరికాయందు ప్రత్యేల్బణ ప్రసూనములను ఎదుర్కొనుటకు అధ్యక్షుడు ట్రూమన్ శాసన సభతో పోరాడుచుండెను. కాని అది నేల విడిచిన సాముగనే యున్నది.

భారతదేశమున అట్టి అసంబద్ధమైన పరిస్థితులు లేకున్నను, ప్రజల ఇబ్బందులు మాత్రము అజేయము గనున్నవి. రిజర్వుబ్యాంకు డైరెక్టరుల వార్షికనివేదిక ఈ విషయమునే హెచ్చుగ ప్రస్తావించినది. "ధరల ప్రమాణము, జీవిత ఖర్చు అడ్డు అనకుండ లేక పెరిగిపోయినవి. అందువలన వర్తక వ్యాపారములు దెబ్బతినిపోవుటయు, విశ్వాసము, స్థయిత్వము నష్టపోవుటయు జరిగినది." అని ప్రస్తుత దేశ ఆర్థికస్థితిని ఈ నివేదిక వివరించినది. ఆహార పదార్థముల ధరలు నూటికి 21 వంతులు పెరిగినట్లు కూడ ఈనివేదిక వెల్లడించుచున్నది. దేశవిభజనవలన సంప్రాప్తమైన వివిధసమస్యల పరిష్కరించుటకు కేంద్రప్రభుత్వము ఎక్కువ ధనమును ఖర్చు చేయవలసివచ్చెనని తత్ఫలితముగ చలామణియందున్న ద్రవ్యము హెచ్చి ధరల పెరుగుదల ద్రవ్యోల్బణమువలన కలుగు ఇతర కష్టములు సంభవించెనని రిజర్వుబ్యాంకు డైరెక్టరులు అభిప్రాయపడిరి. కాని ప్రస్తుతప్రజల పరిస్థితుల - గమనించిన ప్రభుత్వము అధికద్రవ్యచలామణి వలన ప్రజలు ధనాభావమువలన బాధపడుచున్నట్లు కన్పించును. ఇందుకు కారణము ఒక్కటే. యుద్ధకాలమున ఇంచుమించు ప్రభుత్వ వ్యయము దేశమునందలి అన్ని ప్రాంతములందును ఒక పద్ధతిలో ఒకప్రమాణమును అనుసరించి జరుగుచుండెను. కాని ఇపుడు దేశమున కొన్ని ప్రాంతములందే అధిక వ్యయము జరుగుట, దేశమందలి ధనమంతయు అందుకే వినియోగమగుటవలన కొన్ని ప్రాంతములందలి ప్రజల ఆదాయము పరిమితముగ నిలవడగ ఉండిపోవుట జరుగుచున్నది. అందువల్లనే కొందరు ద్రవ్యోల్బణము వలన, మరికొందరు ద్రవ్యలేమి వలన బాధ లనుభవించుచుండిరి. అసలు వాస్తవమునకు ఒకదాని వలన రెండవది జరుగును. కొనుగోలుశక్తి ఇటు ప్రభుత్వానైనను, అటు ప్రజలకుకూడ తగ్గినవి. ఆ కొనుగోలుశక్తిని వృద్ధిచేయుటే ప్రస్తుత కర్తవ్యము.

కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వములుకూడ ఈ ప్రధానార్థిక సమస్యను గుర్తించినవని, వాటిని పరిష్కరించి ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యమును ప్రసాదించుటకు తాము శాయశక్తుల కృషిచేయుచున్నామని ప్రధానామాత్యులు పండిట్ నెహ్రూగా మొన్న ఆదివారము హామీనిచ్చిరి. అధికోత్పత్తి లేక, ప్రజావసరములు పెరుగుచు, "ద్రవ్యాధిక్యత" ఇట్లే యున్న కేంద్రప్రభుత్వము ఎన్నిప్రయత్నములు చేసినను అవి ఫలప్రదము కానేరవు. పొదుపుగా వాడుకొనుట, నాణ్యమైన అంత ఎక్కువ ధనమును కూడబెట్టుకొనుటకు ప్రజలు ప్రయత్నించవలెనని రిజర్వుబ్యాంకు నివేదిక హెచ్చరించుచున్నది. "సత్పరిపాలనము, సమర్థతతో వ్యవహార నిర్వహణము" దేశసమస్యలలో అత్యంత ప్రధానమైనదని కూడ ఈ నివేదిక స్పష్టము చేయుచు, ప్రస్తుత ద్రవ్యోల్బణమును ఎదుర్కొనుటకు ప్రభుత్వ మేరో ఒక విధముగ సంగ్రహించును అంటలు జరుపవలసి యుండునని సూచించెను. నిర్వహణ సామర్థ్యము లేనందువల్లనే కంట్రోల్సు విఫలమైనవి. రిజర్వుబ్యాంకు నివేదికాంశములను శ్రద్ధగ పరిశీలించి, ప్రభుత్వము వారు త్వరలో వాటిని అమలుచేయుట కవసరమైన చర్యలను తీసుకొందురని ఆశించుచున్నాము. ఆర్థికాభివృద్ధి పంచవర్ష ప్రణాళికలు అన్నము దీనికి అర్థస్వాతంత్ర్యము ప్రజలకు ప్రాప్తింపగలదు.

నైజాం సమస్య: ముస్లింల దేశభక్తి నిరూపణ

తిరుబాన్కూరు మాజీ పోలీస్ ఉప్పుతోద్యోగి ముందంజ

తిరువనంతపురం, జూలై 27: "భారత దేశం అతి విముఖదశలో నున్న ఈ సమయంలో, హైదరాబాదు ప్రమాదము నరికట్టే నిమిత్తం భారత ముస్లిములు, ముఖ్యముగా దక్షిణ భారత ముస్లిములు జనసహస్రపస్తు సహాయంద్వారా తమ దేశభక్తిని నిరూపించుకోవలెను." అని తిరువాన్కూర్ రిటైర్డు పోలీసు ఇన్స్పెక్టరు - జనరల్ ఖాన్ బహదూర్ కరీం సుప్రూవర్తి నేడొక ప్రకటన చేసెను.

"మనకు గల దేశభక్తి నింతవరకూ మాటలలోనే గాని చేతలలో చూపించలేదు. మనపై మన దేశీయులకు గల అనుమానం తొలగించుకోవలెనంటే దునం విధ మార్గాలద్వారా మన దేశభక్తిని స్పష్టం చేయాలి. నేనూ నా సహచరులు ఇక్కడి ఘనసుందిరంలో ఒక రిజిస్టరు నుంచినాము. హైదరాబాదు ప్రమాదమును నిర్మూలింప నత్నసించే ముస్లిములంతా అందులో దస్కతు చేయవలెను. తగినంత మంది సభ్యులు వచ్చిన తరువాత మనము పై అధికారులద్వారా మన కర్తవ్యమును పాలించుటకు సిద్ధపడవలెను. ముస్లిమేతరులుకూడ దీనిలో చేరవచ్చును.

హమీదాలీ హెచ్చరిక

ఇందూర్, జూలై 25: "మాజీ బ్రిటిషు ప్రధాని విన్‌స్టన్ చర్చిల్, ఆయన టోరీ పార్టీ, ఆయాచితంగా నుద్దేశ యిచ్చుటతో నైజాం సైన్యము అసాంఘీభావం మరింత పెచ్చుపెరిగింది. ఇప్పుడు భారత యూనియన్ పైనే డెబ్బతీయుటకు నైజాం సాహసించుచున్నాడు. కాని తానొక గడ్డిపోచ ఆధారంగా నిలువబడి ఉన్నానని నైజాం గ్రహించవలెను. హైదరాబాద్‌లో నిరంకుశ ప్రభుత్వమునకు అనివార్యముగా సంభవించే విపత్తు నుండి, తనకిప్పుడు మిత్రులుగా నున్నవారెవరూ రక్షించలేరన్న సంగతి నైజాము తెలుసుకోవలెను"అని మధ్యభారతయూనియన్ ఆరోగ్యశాఖామంత్రి హమీదాలీ నేడొక పత్రికా ప్రకటన చేయుచూ అంకు నైజాం నుద్దేశించి హెచ్చరించెను.

స్వతంత్రముగా నుండుటకు నైజాం చేసే కృత్రిమ ప్రయత్నములను భారత ప్రజలుగాని ప్రభుత్వముగాని ఉపేక్షించుట కల్ల. భారతదేశంలో ఆవినాభావ సంబంధం కలిగియుండుటచే, భారత యూనియన్‌లో హైదరాబాద్ తప్పనిసరిగా చేరవలెను. "తన విరుద్ధ వైఖరిని మార్చుకొని, యితర సంస్థానాధీశుల అడుగు జాడలలో నైజాం నడచినట్లైన, అతనితో భారతప్రభుత్వం మైత్రి సంబంధములు యేర్పాటు చేసుకొనును. చరిత్రమండి నైజాం గుణపాఠం నేర్చుకొనగలడని నే నాశించుచున్నాను."

రజ్వీ భారతముస్లింలకు ప్రబల శత్రువు

కాంధర్జ్వీ భారతముస్లింలకు ప్రబల శత్రువు. భారతముస్లింలను తమ యెత్తులలో పావులుగా వినియోగించుకొనవలెనని హైదరాబాద్ ఏజెంటు కృషిప్రయత్నం చేయుచున్నారు. ఈ ప్రయత్నముల విషయమై భారతముస్లింలు అప్రమత్తతతో నుండవలెను.

ఈనాడు ప్రజల బండిభాగానగా ఉన్న హైదరాబాదు పరిస్థితిని ప్రజలకు తెలిపి తమలోని ఐకమత్యాలు పడిపోవును.

ముస్లింల కుట్ర

కలకత్తా, జూలై 26: పశ్చిమ బెంగాలులో హైదరాబాదు కనుకూలంగా జరుగుచున్న ఒక పెద్ద కుట్రను పోలీసులు భేదించిరనీ, రహస్యంగా అయుధాలను చేరవేసి ఒక ఉద్యమంకూడా బయలు దేరిందనీ కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఖండిస్తూ ఒక ప్రకటన చేసినది.

ఈ మధ్య పోలీసులు అనేకమంది గజదొంగలను పట్టుకొని, అనుమానాస్పదులు నక్కిన చేసినమాట నిజమేగాని వారు నైజాం కుట్రదారులన్నది బుజుపు కానిమాట అనీ, కలకత్తాలో ఈమధ్య జెరుగుగా జరిగిన దొంగతనాలు హత్యలు మతకల్లోలాలు చేసనని అబద్ధములు ప్రచారం జేయుటను కూడా తాము ఖండిస్తున్నామనీ ప్రభుత్వము ప్రకటించుచున్నది.

సురవర్దీ ప్రకటన

కలకత్తా, జూలై 26: పశ్చిమబెంగాల్ ముస్లిములు మసీదులలోనూ, స్వంతగృహములలోనూ రహస్యముగా సమావేశమై పాకిస్థానుకు సహాయ ప్రయత్నాలు చేయుచున్నారని, భారత ప్రభుత్వము పన్నుకున్నారని జరుగుచున్న కథలు కేవలం నిరాధార కల్పనలని బెంగాల్ మాజీ ప్రధాని సుహ్రావర్దీ నేడొక ప్రకటనలో పేర్కొనెను.

మలయాకు అదనపు బ్రిటిష్ సేనలు

సింగపూర్, జూలై 26: మలయాలో కమ్యూనిస్టు గెరిల్లాలను అణచివేయుటకై బ్రిటిషు సేనలు ప్రస్తుతం సాగించుచున్న పోరాటములో తోడ్పడే నిమిత్తం నాలుగవ బ్రిటిషు సామ్రాజ్య అశ్వికదళ రెజిమెంటు త్వరలోనే ఇంగ్లాండునుండి మలయాకు బయలుదేరునని, సుప్రీం కమాండర్ బ్రిటిషు సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించెను. యీ అశ్వికదళం చాలా ప్రసిద్ధి కెక్కినది. దీనిలో నూటి బ్రిటిషు ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ ఒకప్పుడు పనిచేసెను. కొద్ది రోజులలో హాంకాంగ్ నుంచి సింగపూర్‌కు బయలుదేరనున్న బ్రిటిష్ ఇన్నిస్ కిల్లింగ్ పటాలమును, యీ అశ్వికదళమును కలుసుకొని, మలయాకు వెళ్లును.

సెలాంగర్ రాష్ట్రములో కెమిస్‌లో నదితీరము వెంబడిగా కమ్యూనిస్టు గెరిల్లాలు ఆక్రమించుకొనిన ఘోభాగముపై బ్రిటిషు పోలీసులు, సేనలు దాడిచేసి సుమారు 100 మందిని నిర్బంధించినవి. దొర్లన్వయవాదులకు చెందిన నుడిసెలను చాలా తగులబెట్టినవి. గెరిల్లాలకు ఉత్సాహమిచ్చే రోజువనములపై దాడి. నేలమట్టము చేయుటకు బ్రిటిష్ సేనలకు పోలీసులకు అధికార మివ్వబడెను. దెబ్బతిని పారిపోవుచున్న గెరిల్లాల ఆచూకీ కనిపెట్టుటకై రాయల్ విమానములు వెంటాడుచు తీవ్రముగా ప్రయత్నించుచున్నవి. మలయాగ్రామము లన్నింటిపైనా సుమారు 15 లక్షల కరపత్రములనురాయల్ విమానములు జారవిడిచినవి. ఈకరపత్రములు మలయా, తమిళ, ఇంగ్లీషుభాషలలో ముద్రింపబడినవి. జపానీయ వ్యతిరేక మలయా ప్రజాసైన్యం నాయకుడులాయూ పోలీసు కాల్పులకు గురియై మరణించెనని యీ కరపత్రములలో తెలుపబడెను. ఈప్రజాసైన్యంపై ఆంక్షలు ఉన్నది. ప్రకటనలో ఖండించెను.

"పశ్చిమబెంగాల్ ముస్లిముల అభిప్రాయములను నేను పరీక్షించి చూచితిని. వారు హైదరాబాదుకు సహాయం చెయ్యవలెనని ఏమాత్రమూ అభిలషించుట లేదు. ఆవిధంగా సహాయం చేయుగోరే కుట్రదారు లెవరైనా ఉంటే వారిని వెంటనే పోలీసుల కప్పగించవలెనని వారా తురపడుచున్నారు. నా మట్టుకు నేను కూడ అట్లే ఆతురపడుచున్నాను. ఎవరో కొందరు చేసిన దానికి అందరినీ నిందించుట భావ్యముకాదు."

ముస్లిం న్యాయవాది అరెస్టు

నాగపూర్, జూలై 25: నైజాం ప్రభుత్వము తరఫున గూఢచారిగా పనిచేయుచున్నాడన్న నేరముకింద కాతోల్ తహసీల్‌కు చెందిన ఒక ముస్లిం న్యాయవాది అరెస్టు చేయబడినాడు. ఈ ఆరోపణక్రింద నే నాగపూర్‌లో ఇంకొక ముస్లిం అరెస్టు చేయబడినాడు.

నిజాంసంస్థాన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

విజయవాడ, జూలై 24: నిజాం సంస్థాన కాంగ్రెస్ కార్యకర్తలు మొన్నా నిన్నా ఇచ్చట సమావేశమై వివిధ విషయములు చర్చించిరి.

"ఆంధ్రా హెరాల్డు" పత్రికపై సకాలములో శర్య తీసికొన్నందుకు చెన్నరాష్ట్ర ప్రభుత్వమును అభినందించుచును, భారతదేశంలో నిజాం తక్షణ పదవీచ్యుతం నగరంగా వ్యవహరించు యున్న వారికి ఈ శర్య బుద్ధి సిగ్గుపుట్టునని ఆశించుచును, నిజాం ప్రభుత్వం యొక్క చెన్నరాష్ట్ర ప్రభుత్వం అనుసరించుచున్న విధానాన్ని అలక్ష్యపరచవలసినదని రాష్ట్రపతులకు విజ్ఞప్తి చేయుచును తీర్మానములు చేసిరి.

ముస్లింయువకుల సోదాలు

బీకాల, జూలై 24: స్థానిక పోలీసు వారు నేడు ఈపురిలో 5 ముస్లిం యువకులు అనుమానముమీద సోదాచేసిరి. వీరిలో ఒకటి ముస్లిలీగ్ ప్రెసిడెంటుగారి యిల్లు. నిన్న సాయంకాలము పోలీసువారు పేరాలలోని ఎమ్యూనిటీ మెంటు పార్కులో జూదము ఆడుచున్న 14 మందిని అరెస్టు చేసి, జూదపు సొమ్ములు, షుమారు రు. 15/ లు స్వాధీనము చేసుకొనిరి. నిన్న సాయంకాలము అక్కాయపాలెంనుండి ఒక యువకుడు 5 పిస్తోలు పారాయి తెప్పించుచున్నట్లు తెలిసి ఆయనిని ఈపురి ప్రాంతిపిసన్ రోడ్ కానిస్టేబులు అరెస్టుచేసి రిహాండునందుంచెను.

నిన్న సాయంకాలము పేరాలలో నందం పంకటేశ్వర్లుగారి అగ్రహారమున జరిగిన బహిరంగసభలో మంతెన పంకట్రాజుగారి విషయంలో కాంగ్రెసు హైకమాండువారి తీర్పుకు సంతసించుచు రాజుగారు పంటనే నాయకత్వ స్వీకారానికి తగినవారు ఇదివరకే తీర్మానము చేయవలని కాంగ్రెసు హైకమాండు, రాష్ట్ర ప్రధాని, శాసనసభ్య నాయకుడు, రాష్ట్రీయ, జిల్లా కాంగ్రెసు కమిటీలను కోరుచూ తీర్మానించిరి. పండితులు బిటి బలవాకోల్లలో పాంగాడు. అనే గ్రామమున జరుగబోవు కారణంగా 500 మంది హైయులు నిరాశ్రయులు కావలసివచ్చింది.

పాలస్తీనా యూదుల యుద్ధవిరమణ ఉల్లంఘన

బెర్నాడోట్‌కు సమితి పరిశీలకుని ఫిర్యాదు

లండన్, జూలై 26: పాలస్తీనాలో యుద్ధవిరమణ ఉల్లంఘించుచూ మూడు అరబ్ గ్రామములపై యూదు విమానములు, పదాతిదళములు పరుసగా మూడు రాత్రులు దాడిచేసినవని, ఐక్యరాజ్యసమితి పరిశీలకుడొకడు, ఆధికారిత్యా రోడ్సుదీవిలోని మధ్యవర్తి బెర్నాడోట్‌కు వర్తమానముంపెను. యుద్ధ విరమణ ఉల్లంఘనను గురించి, యూదు అధికారులకు గూడా ఫిర్యాదుచేసినట్లు, పరిశీలకుడు బెర్నాడోట్‌కు తెలియజేసెను.

బెర్నాడోట్ యీవేళ హైఫానుండి టెల్ అవీవ్‌కు వచ్చి ఇజ్రాయిల్ విదేశాంగ మంత్రి మోషేషెర్టాక్‌తో సంప్రదించెను. ఆగస్టు మాసంలోపుగా, రోడ్సు దీవిలో, యూదు, అరబ్ ప్రతినిధుల సమావేశమును యేర్పాటుచేయను అని బెర్నాడోట్ జెల్లడించెను.

ఆగస్టు 9, 10 తేదీలలో స్విట్జర్లాండుకు వెళ్లెదనని యీలోగా ట్రాన్స్ జోర్డాన్ రాజధాని అమ్మాన్ నగరముకు అలెగ్జాండ్రియా, టెల్ అవీవ్ హైఫా నగరములను సందర్శించెదనని బెర్నాడోట్ తెలియజేసెను. యుద్ధ పరిశీలనకు సంబంధించిన వివరములు; పైనికోద్యాసన, అరబ్ కాందిశీకుల పునరుద్ధరణ:—యీ మూడు విషయములను గురించి తాను యూదు అరబ్ పక్షములతో చర్చించినట్లు బెర్నాడోట్ జెల్లడించెను. జరూసలెం నుండి ఉభయ పక్షముల సైన్యములు వైదొలగుటకు అరబ్ ప్రభుత్వములు సుముఖముగా నున్నవని అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి అజాంపాషా బెర్నాడోట్‌కు చెప్పినట్లు తెలియుచున్నది. ఈ విషయమై బుధవారంలోగా ఖచ్చితముగా సమాధానమిచ్చెదమని యూదులు వాగ్దానము చేసినట్లు బెర్నాడోట్ జెల్లడించెను.

కొత్త జరూసలెం తమదేనని ఇజ్రాయిల్ ప్రకటన

షుమారు ఒక లక్ష జనాభా గలిగిన కొత్త జరూసలెం నగరము ఇజ్రాయిల్ ఆక్రమిత భూభాగమేనని, ఈ నగరము ఇజ్రాయిల్ మిలిటరీ గవర్నర్ పాలనక్రిందకు తేబడినదని నేటిరాత్రి ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రకటించెను.

భద్రతామండలి సమావేశం

లేక్‌సక్సెస్, జూలై 27: పాలస్తీనా సమస్యను చర్చించుటకై భద్రతామండలి యీరోజు సమావేశము అవుతున్నవి. పాలస్తీనా యుద్ధరంగముల పరిశీలకులు పంచమంది తమ విధ్యుక్తమును నిర్వహించుటకు, నాకలు, రవాణా కేంద్రములు, వినూనములు కావలెనని మధ్యవర్తి బెర్నాడోట్ పంపిన విజ్ఞప్తి సమంజసమని పరిశీలించి భద్రతామండలి తగు చర్య తీసుకోగలదని ఆశకొనుచున్నారు.

యుద్ధవిరమణోల్లంఘనను గురించి, యూదు, అరబ్ పక్షములు ఒకటిపై నొకటి చేసుకొన్న షుమారు 70 ఫిర్యాదులను మండలి చర్చించును.

విదేశ వ్యవహారాలపై కామన్వెల్త్ వాయిదా

లండను, జూలై 26: విదేశ వ్యవహారాలమీద బుధవారం జరుగవలసిన కామన్వెల్త్ సమావేశము వాయిదా పడినది. ఈ పరిస్థితులలో చర్చలు జరుగుటవల్ల లాభమేమీలేదని మంత్రివర్గం అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. అంతర్జాతీయ పరిస్థితి విషమంగా ఉన్న యీసమయంలో ఎవరేమి దుడుకుతనంగా ఉపన్యసిస్తారోనని వారు భయపడినారట.

శాస్త్రపరిశోధన వృద్ధి: ప్రభుత్వ జోక్యం

సర్ సి. వి. రామన్ అభిప్రాయాలు

నాహింగ్టన్, జూలై 26: ప్రజ్ఞాశాలి భారతీయ శాస్త్రవేత్తనికుడు సర్ సి. వి. రామన్ ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుచూ, శాస్త్రజ్ఞుల విషయములో ప్రభుత్వ మేమీ కలుగజేసికోకుండా ఉంటే శాస్త్రము అభివృద్ధికాగలదనీ, అమెరికా శాస్త్రియముగా అంత అభివృద్ధి పొందుటకిదియొక కారణమనీ ఉద్ఘాటించెను.

భారత ప్రభుత్వము శాస్త్ర విషయములో చాల శ్రద్ధను కనబరచుచున్నదనికూడ ఆయన చెప్పెను.

ప్రపంచవ్యాప్తి సభల సంఘము మనకు పరిశీలనకు సర్ సి. వి. రామన్ వారిని పంపినది. ఈ సంస్థ విశ్వవిద్యాలయములలో జరుగుచున్న శాస్త్రపరిశోధనలను గురించి పరిశీలించి, ఆ పరిశోధనలకు కావలసిన సహాయమును ఏర్పరచుటకు ఈ సంస్థ ఏర్పడినది. "ధరల ప్రమాణము, జీవిత ఖర్చు అడ్డు అనకుండ లేక పెరిగిపోయినవి. అందువలన వర్తక వ్యాపారములు దెబ్బతినిపోవుటయు, విశ్వాసము, స్థయిత్వము నష్టపోవుటయు జరిగినది." అని ప్రస్తుత దేశ ఆర్థికస్థితిని ఈ నివేదిక వివరించినది. ఆహార పదార్థముల ధరలు నూటికి 21 వంతులు పెరిగినట్లు కూడ ఈనివేదిక వెల్లడించుచున్నది. దేశవిభజనవలన సంప్రాప్తమైన వివిధసమస్యల పరిష్కరించుటకు కేంద్రప్రభుత్వము ఎక్కువ ధనమును ఖర్చు చేయవలసివచ్చెనని తత్ఫలితముగ చలామణియందున్న ద్రవ్యము హెచ్చి ధరల పెరుగుదల ద్రవ్యోల్బణమువలన కలుగు ఇతర కష్టములు సంభవించెనని రిజర్వుబ్యాంకు డైరెక్టరులు అభిప్రాయపడిరి. కాని ప్రస్తుతప్రజల పరిస్థితుల - గమనించిన ప్రభుత్వము అధికద్రవ్యచలామణి వలన ప్రజలు ధనాభావమువలన బాధపడుచున్నట్లు కన్పించును. ఇందుకు కారణము ఒక్కటే. యుద్ధకాలమున ఇంచుమించు ప్రభుత్వ వ్యయము దేశమునందలి అన్ని ప్రాంతములందును ఒక పద్ధతిలో ఒకప్రమాణమును అనుసరించి జరుగుచుండెను. కాని ఇపుడు దేశమున కొన్ని ప్రాంతములందే అధిక వ్యయము జరుగుట, దేశమందలి ధనమంతయు అందుకే వినియోగమగుటవలన కొన్ని ప్రాంతములందలి ప్రజల ఆదాయము పరిమితముగ నిలవడగ ఉండిపోవుట జరుగుచున్నది. అందువల్లనే కొందరు ద్రవ్యోల్బణము వలన, మరికొందరు ద్రవ్యలేమి వలన బాధ లనుభవించుచుండిరి. అసలు వాస్తవమునకు ఒకదాని వలన రెండవది జరుగును. కొనుగోలుశక్తి ఇటు ప్రభుత్వానైనను, అటు ప్రజలకుకూడ తగ్గినవి. ఆ కొనుగోలుశక్తిని వృద్ధిచేయుటే ప్రస్తుత కర్తవ్యము.

కేంద్రప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వములుకూడ ఈ ప్రధానార్థిక సమస్యను గుర్తించినవని, వాటిని పరిష్కరించి ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యమును ప్రసాదించుటకు తాము శాయశక్తుల కృషిచేయుచున్నామని ప్రధానామాత్యులు పండిట్ నెహ్రూగా మొన్న ఆదివారము హామీనిచ్చిరి. అధికోత్పత్తి లేక, ప్రజావసరములు పెరుగుచు, "ద్రవ్యాధిక్యత" ఇట్లే యున్న కేంద్రప్రభుత్వము ఎన్నిప్రయత్నములు చేసినను అవి ఫలప్రదము కానేరవు. పొదుపుగా వాడుకొనుట, నాణ్యమైన అంత ఎక్కువ ధనమును కూడబెట్టుకొనుటకు ప్రజలు ప్రయత్నించవలెనని రిజర్వుబ్యాంకు నివేదిక హెచ్చరించుచున్నది. "సత్పరిపాలనము, సమర్థతతో వ్యవహార నిర్వహణము" దేశసమస్యలలో అత్యంత ప్రధానమైనదని కూడ ఈ నివేదిక స్పష్టము చేయుచు, ప్రస్తుత ద్రవ్యోల్బణమును ఎదుర్కొనుటకు ప్రభుత్వ మేరో ఒక విధముగ సంగ్రహించును అంటలు జరుపవలసి యుండునని సూచించెను. నిర్వహణ సామర్థ్యము లేనందువల్లనే కంట్రోల్సు విఫలమైనవి. రిజర్వుబ్యాంకు నివేదికాంశములను శ్రద్ధగ పరిశీలించి, ప్రభుత్వము వారు త్వరలో వాటిని అమలుచేయుట కవసరమైన చర్యలను తీసుకొందురని ఆశించుచున్నాము. విద్యాధికారి పంపిన నివేదికలు ఆర్థికము తీసి అర్థస్వాతంత్ర్యము ప్రజలకు ప్రాప్తింపగలదు.

విద్యాసంస్కరణల్లో మాతృభాష స్థితి:

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్లో ప్రశ్నలు

చెన్నపట్నం, జూలై 27: మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు సమావేశం శ్రీ ఆర్. వి. కృష్ణమరాజులుగారి అధ్యక్షతన క్రింద సమావేశమైనప్పుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు విద్యాశాఖా మంత్రి శ్రీ అవినాశలింగంగారు సమాధానమిచ్చుచూ, సెకండరీ విద్యా సంస్కరణల్లో భాషల స్థితిని వివరించిరి. విద్యార్థులు చదువుకోవలసిన మూడు భాషల్లో ప్రాంతీయభాష మొదటిది. రెండవ భాషగా హిందూస్తానీ, సంస్కృతం, ఉర్దూ, తమిళం, తెలుగు, మళయాళం, కన్నడ భాషల్లో ఏదైనా ఒకటి. ఇంగ్లీషు మూడవభాష. ప్రాథమికఉన్నత విద్యలలో (ప్రైమరీ, యూనివర్సిటీ) సంస్కరణలను ప్రభుత్వం తలపెట్టలేదు.

ప్రశ్న: ఈ పద్ధతి ప్రకారం మాతృభాషకు ద్వితీయస్థాన మిచ్చుచున్నారా? దేశంలో దాదాపు అంతటా ప్రాంతీయ భాషయే మాతృభాష కాబట్టి దానికి ప్రథమ స్థానమునే గణించవలెను.

ప్రశ్న: ఏ ప్రాంతములోనైనా ప్రాంతీయభాష మాతృభాషగా లేనివారు చాలమంది ఉన్నచో మాతృభాషకు ప్రాధాన్య మివ్వగలరని వాగ్దానం చేయగలరా? ద్విభాషా ప్రాంతములలో మీరు కోరిన పద్ధతే అనుసరించబడుచున్నది.

ప్రశ్న: చెన్నపట్నంలో కూడా ఆ పద్ధతి అనుసరించబడుచున్నదా?—అనుసరించబడుచున్నది.

ప్రశ్న: ప్రాథమిక విద్యనూ, ఉన్నత విద్యనూకూడా భాషా విషయంలో సంస్కరించకపోతే సెకండరీ విద్యలోనే సంస్కరణము ప్రవేశపెట్టడం అసందిగ్ధంగాలేదా? — ఉండదు. ఎందువల్లనంటే రెండవభాష ప్రాథమిక విద్యార్థుల కుండదు. సెకండరీ శాఖలోనే మూడుభాషల ప్రస్తావిస్తుంది.

ప్రశ్న: రెండవభాష సరిగా ఎప్పుడు ప్రారంభించగలరో తెలపగలరా?—అది స్పష్టంగా ఇప్పుడు చెప్పలేను. కాని 1 వ ఫారంలో నని నా అభిప్రాయం.

తరువాత శ్రీ ఆదిత్యన్‌గారి ప్రశ్నలకు సమాధానమిస్తూ హిందూస్తానీ ఏర్పాటును వివరించిరి. హిందూస్తానీ నిర్బంధంగా చదివించుటకు ప్రభుత్వం నిశ్చయించిందనే పొరపాటు అభిప్రాయంవల్లనే తమిళనాడులో హిందీ వ్యతిరేకోద్యమం బయలుదేరిందని మంత్రిగారు చెప్పిరి.

ముత్తురంగమొదలియారు: హిందూస్తానీ జాతీయభాష అయినప్పుడు నిర్బంధంగా చదివించకపోవడం కాంగ్రెస్ ఆశయానికి విరుద్ధం కాదా?—కాదు. తమిళనాడులో మాదా ప్రతి విద్యార్థికీ హిందూస్తానీ చదువుకొను అవకాశ మివ్వబడింది. అని చాలును. నిర్బంధించడం పనికిరానని మా అభిప్రాయం.

శ్రీ ఆదిత్యన్: హిందూస్తానీ పరిస్థితి మన రాష్ట్రంలో రాజాజీ ప్రధానిగా ఉన్నప్పటికంటె యిప్పటికి ఏమీ మార్పు లేదన్నచో సమ్మతించగలరా?— సమ్మతించను.

కె. టి. ఇబ్రహీంగారి ప్రశ్నలకుసమాధాన మిచ్చుచూ, మరు సంవత్సరాలవరకూ ఉర్దూలో విద్యాబోధన సౌకర్యాలను నష్టపరచరని వాగ్దాన మివ్వలేదనీ, ఆసంగతి ఆలోచించగలమని మాత్రమే ముస్లింలాయకులకు చెప్పినామనీ మంత్రిగారు చెప్పిరి.

రామపాదసాగరం: మద్రాసు ప్రభుత్వ జాప్యం

భారత ప్రధానికి దేశభక్తుని విజ్ఞప్తి

చెన్నపట్నం, జూలై 27: రామపాదసాగర ప్రాజెక్టునిర్మాణ సందర్భమున మద్రాసు ప్రభుత్వం జాప్యముచేయుచున్నదనియు, ఈసందర్భమున నియమింపబడిన పి. డబ్ల్యు. డి. నిపుణుడి యున్నదనియు, విద్యుచ్ఛక్తిని ఆంధ్రబిల్లాలవారు సరిగా వినియోగించుకొనరని ఎలెక్ట్రికల్ ఇంజనీరు చెప్పియుండరని యు, ఈ ప్రాజెక్టు అసాధ్యమని సాకు చెప్పుటకు కోట్ల కొద్దీ అంకెలు పెంచి అంచనాలు సృష్టించినారనియు, గనుక మద్రాసు ప్రభుత్వము నిర్లక్ష్యముగా ఈప్రాజెక్టుకు నిర్మాణము జరుపుట హెచ్చించవలసి వచనియు, దేశభక్తకాండా ఇంకా ప్రధాన్య పంగులుగారు నిన్న సాయంత్రము భారత ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూకు వ్రా

నాథూరాంగాడ్సే ఆప్టేలకు బాడ్గే ఆయుధాల అమ్మకం

గాంధి హత్యకేసు విచారణలో అప్రూవర్‌ను క్రాస్‌పరీక్ష

ఢిల్లీ, జులై 26: ఈరోజు మహాత్మా గాంధీ హత్యకేసు విచారణలో ప్రత్యేక న్యాయాధిపతి ఆత్మచరణ్‌లాల్‌కి, ముద్దాయిల న్యాయవాదులకు హత్యచేస్తామని ఆకాశరాసున్న ఉత్తరాలు వచ్చిన విషయము బయటికివచ్చింది. (వివరాలు నిన్నటి పత్రికలో ప్రకటించబడినవి.) అనంతరము ముద్దాయిల తరఫు ప్రధాన న్యాయవాది భోపట్కార్ అప్రూవర్ బడ్గే క్రాసు పరీక్షను కొనసాగించాడు.

భోపట్కార్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ బడ్గే ఈకింది అంశాలను తెలియజేశాడు:

"1946 సం॥ చివరలోనో, 1947 మొదట్లోనో నేను హిందూరాష్ట్రదళ సభ్యుడిగా చేరాను. గాడ్సే, ఆప్టేలు పూనాలోని ప్రధాన హిందూరాష్ట్రదళ శిబిరంలో నేను ఉండగా నేలేదు. కాని అక్కడ నా ఆయుధాల దుకాణాన్ని మాత్రం పెట్టాను. అప్పుడు నేను తరచుగా 'అగ్రణి' పత్రిక కార్యాలయానికి వెడుతూండేవాడిని. ఆ పత్రికనద్ద రెండుపార్శ్వ ధారాలకు కోరబడగా, దానిని కట్టేనిమిత్తం విరాళాలను పోగుచేయుటలో నేను గాడ్సే, ఆప్టేలకు తోడ్పడ్డాను. దానికి గాడ్సే సంపాదకుడుగానూ, ఆప్టే మేనేజర్‌గానూ ఉన్నారు. తరువాత అగ్రణి పత్రికనూ 'హిందూరాష్ట్ర' పత్రికగా మార్చారు.

భోపట్కార్:-నీవున్నట్టివిరుద్ధంగా చాటుగా ఆయుధాలవ్యాపారం సాగించేముందు, చేతిబాంబులు, పిస్టళ్ళు గన్‌కాటన్ అచ్చులు మొదలైనవాటిని ఎట్లా ఉపయోగించాలో తెలుసుకున్నావా?

బాడ్గే: అది ప్రత్యేకంగా నేర్చుకోలేదుకాని, వాటిని అమ్మేవాళ్లే ఎట్లాఉపయోగించాలో చెపుతూండేవారు.

భోపట్కార్: నీకప్పుడేయినా గన్‌కాటన్ అచ్చును పేల్చటంకానీ, బాంబు నుపేల్చటంకానీ చేశావా?

న్యాయాధిపతి: అదిచేసి 200 రూపాయలు పోగొట్టుకోమంటారా ఏమిటి? (నవ్వు)

బడ్గే: నేను పేటిసీ పేల్చలేదు. నాదగ్గర కొనేవాళ్లకే వాటిని పేల్చి ఉపయోగించి కలిసినదీ, నాకన్నా బాగా తెలుసు. నేను పిస్టలు అమ్మకంలో ఒక్కొక్కదానిమీద 50 రూపాయలనూ, గన్‌కాటన్ అచ్చులు, బాంబుల అమ్మకంలో 25 రూపాయలనూ లాభం పొందేవాడిని. ఆప్టే గాడ్సేలకు అమ్మే వస్తువులను ఒక్కొక్కప్పుడులాభం వేసుకొని ఇచ్చేవాడిని. వారు నాకుచేసిన సహాయానికిబదులుగా అప్పుడప్పుడు వారికి చదరపు ఊరికే ఇస్తూండేవాడిని. వారు డబ్బుకలవారిని నాదగ్గరకు తీసుకవచ్చి సరుకును కొనిపిస్తుండేవారు.

జనవరి 10 వ తేదీన నేను 'హిందూ రాష్ట్ర' ఆఫీసుకు వెళ్లాను. ఆప్టే గన్‌కాటన్ అచ్చులు, చేతిబాంబులు, కొవాలనీ, అయితే పిస్టళ్ళు లేవనీ అన్నాడు. అప్పుడే ఆప్టే గాడ్సేతో 'మనపనుల్లో ఒకటి పూర్తిఅయినది' అన్నాడు. ఆపని ఏమిటని నేను అడ్గగా తరువాత చెపుతానన్నాడు. .....సరుకును పూనాలోనే తీసుకోక, బొంబాయికి తీసుకరమ్మని ఆప్టే అన్నప్పుడు, అతణ్ణి నేను ఎందుకని అడగలేదు. అతణ్ణి ఆ ప్రశ్న నే చెప్పవద్దూ అడగను.

భోపట్కార్: నీకు ఆయుధాలు తీర్కి ఆంధ్ర కర్మాగారంలో పనిచేసేవాళ్లు ఏమయి చేస్తారని చెప్పావు. వాటిని ఎక్కడ దాచేవాడివి?

బడ్గే: బొక్కొక్కప్పుడు నా ఇంటిలోను, ఒక్కొక్కప్పుడు నా దుకాణ ఆవరణలో ఒక చెట్టుకింద పాతిపెట్టి, ఉంచేవాడిని. సాధారణంగా సరుకులాగానే అడిగి తెప్పించుకున్నవాళ్లకి అందచేస్తూ ఉండేవాడిని. ఆప్టేకు సర్దాయి చేస్తానన్న 2 గన్‌కాటన్ అచ్చులు, 5 చేతిబాంబులు 1150 రూపాయలు అప్రుతయ్యని నేను చెప్పాను...14 వ తేదీన ఆప్టే నాకు ప్రయాణఖర్చు కింద 50 రూపాయలను ఇచ్చి, వస్తువుల ఖరీదు తరువాత ఇస్తానన్నాడు.

భోపట్కార్: ఏ ప్రదేశాన ఖర్చులు ఎంత అయినవి?

బడ్గే: నాకూ, శంకర్‌కూ కలిపి బొంబాయి రావటానికి 10 రూపాయలకు కొంచం లోపల అయినవి...

భోపట్కార్: ఆప్టికూ నీకూ ఉన్న స్నేహాన్ని దృష్టి, అంత ఎక్కువబ్బుకు అతని దగ్గర ఎట్లా తీసుకోకపోగావు?

బడ్గే: అంతే డబ్బును ఆప్టే ఇచ్చినప్పుడు నాకు ఆశ్చర్యం వేసింది. కాని చదరపు ధరలో నాదాని పరిపుచ్చుబాటు మిగులుతున్నదా. 14 వ తేదీ రాత్రి నీకీర్ బజారులో ఇంట్లో మేము సంచినిపెట్టినప్పుడు, అందులో ఆయుధాలు ఉంటయ్యని అతడికి మామూలు అలవాటునుపట్టి తెలుసు—దీక్షిత్ మహారాజ్ నాకు 750-0-0 ఇవ్వవలసి ఉన్నది. అందులో కొంతలెయిబా రాబట్టాలన్న ఉద్దేశంతో 15 వ తేదీ ఉదయం' అతడికి సాదగ్గరఉన్న ఒక రివాల్వర్ను చూపి అది 350-0-0 కు కొన్నాననీ, ఆ డబ్బును కట్టవలసిఉన్నది కనుక డబ్బును ఇమ్మనీ, అడిగాను. అంతేకాని రివాల్వరు కానీ, 350-0-0 కానీ ఇమ్మని అడగలేదు.

ఢిల్లీ ప్రయాణపు కబుర్లు

జనవరి 15 వ తేదీన దీక్షిత్ మహారాజ్ ఇంటిలోనుండి బయటికివచ్చి ఆవరణలో నలబడినప్పుడు నీవు ఢిల్లీ కివస్తావా అని ఆప్టే నన్ను అడిగాడు. ఆగోజుపొద్దున మేము దీక్షిత్ మహారాజుతో మాట్లాడుతున్నప్పుడు, కర్కారే మదన్‌లాల్ బయటికి వచ్చినతరువాత, ఆప్టే ఆయనతో రాము 30, 40 మేలు సూపాయల ఆయుధ సామగ్రులను సంపాదించామనీ, అవి తీసుకుని కాశ్మీర్ నడుతున్నామనీ అన్నాడు. ఒకటి రెండు రివాల్వర్లు కావాలనికూడా ఆప్టే దీక్షిత్ మహారాజ్‌ను అడిగాడు.

జనవరి 16 వ తేదీన నేను, శంకర్ పూనానుంచి 17 వ తేదీన తిరిగి బొంబాయికి వచ్చాము. అప్పుడు నేను, ఆప్టే, నాథూరాంగాడ్సే సవర్కార్ సదనానికి వెళ్లాము. నన్ను కిందహాల్లో దిగబిడిచి వారిద్దరూ పైకి వెళ్ళారు. నేను కూర్చున్న హాలులో సవర్కార్ అంగరక్షకుడు కాశర్, కార్యదర్శి దాత్రేలు ఉన్నారు. వారితో నేనేమీ మాట్లాడలేదు.

భోపట్కార్: జనవరి 20 వ తేదీ పొద్దున ఢిల్లీ హిందూమహాసభ భవనంలో నీవు గాడ్సే, ఆప్టేలను కలుసుకున్నప్పుడు వారిని డబ్బు అడగ లేదా?

బడ్గే: లేదు. కాని కర్కారే కన్టేలు తీసుకు రమ్మని మదన్‌లాల్‌కు కొంత డబ్బు ఇచ్చినప్పుడు ఖర్చుల పట్టిక నొక దానిని ఆప్టేకు అందించాను.

భోపట్కార్: హత్య చేసిన తరువాత అంతా కూర్చుని లెక్కలు పద్దులు నిర్ణయించుకో వచ్చుననుకున్నావా?

బడ్గే: లేదు. హత్య జరిగిన వెంటనే ఎటువాళ్లటు పారిపోతారు కదా (నవ్వు) 20 వ తేదీన మెడినా హోటలు (ఢిల్లీ) లో ఆయుధాలను పంచుకున్న తరవాత హిందూ మహాసభా భవనానికి వచ్చేముందు శంకర్‌తో ఈ విధంగా చెప్పాను. "ఈ రోజు సాయంత్రం నేనొక మనిషిమీద చేతిబాంబు విసురుతాను. నీవు కూడా అతని మీద దాన్ని విసరాలి. నే నతడిమీద చురుకాకి కాలుస్తాను. నీవు కూడా కాల్చాలి. "అతడొక ముసలివాడు. అతడి పేరు గాంధీ."

భోపట్కార్: 20 వ తేదీ సాయంత్రం ప్రార్థనలకు సుహ్రవర్దీ హాజరయినాడా?

బడ్గే: నేను చూడలేదు. చేలుడు అయిన తరువాత మదన్‌లాల్ పట్టుపడ్డాడు. నేను మిగిలిన జనంలో కలిసి పైటికు జారుకున్నాను.

భోపట్కార్: గోడలో నగిషీ కంతలు ఎంత ఎత్తున ఉన్నవో గదిలోకి వెళ్ళి చూశావా?

బడ్గే: లేదు. నేను గదిలోకి పోలేదు.

భోపట్కార్: ఆప్టే దగ్గర కెమేరా ఉన్నదేమో నీవు అడిగావా?

బడ్గే: లేదు. నేను ఫోటోలు తీయడానికి కాదని తెలుసుకనక అడగలేదు.

భోపట్కార్: మరి సాయంత్రం నీవు వచ్చినప్పుడు నీ దగ్గర కెమేరాను పోలిన వస్తువు ఉన్నదా?

బడ్గే: ఒక రివాల్వరునూ, ఒక చేతిబాంబునూ ఒక కాన్వాసు సంచిలో పెట్టుకువచ్చాను. అది బయటికి చూపటానికి కెమేరా సంచిలాగే ఉన్నది. నేను గదిలోకి వెళ్ళలేదు.

భోపట్కార్: అక్కడ ఉన్న ఇద్దరు మనుష్యులను, ఒంటికంటి మనిషిని చూసి భయపడ్డావా?

బడ్గే: భయపడ్డాను. లోపలికి వెడితే అక్కడ చిక్కుకు పోవలసివస్తుందనికూడా నేను భయపడ్డాను. నేను తిరిగి టాక్సీకారు దగ్గరకు వెళ్లేసరికూ సంచి నా దగ్గరనే ఉన్నది. అక్కడనే నా రివాల్వర్ను, శంకర్ రివాల్వర్ను రుమ్మాలలో చుట్టి సంచిలో పెట్టి, సంచిని కాయితకవరులో పెట్టాను. అప్పుడక్కడ కారుదైర్యము లేదు. ఏదన్నా అవాంతరం సంభవిస్తే కారు డ్రయివరే చిక్కుపడతాడని నేనాపనిని చేశాను. (నవ్వు.)

భోపట్కార్: ఏ చేతిబాంబును శంకర్ చేతికి ఎందుకు ఇచ్చావు?

బడ్గే: రివాల్వర్ను ఒకసారి చేల్చినా చేతిబాంబులతోనే ఆపని పూర్తి అవుతుంది.

భోపట్కార్: చేతిబాంబులే చాలనుకున్నట్లయితే, రివాల్వర్లను ఎందుకు ప్రార్థనాస్థలానికి తీసుకవచ్చావు?

బడ్గే: రివాల్వరు నాకు ఆయుధాలు పంచుకునేప్పుడు తోచలేదు.

భోపట్కార్: ఒకవేళ సాధారణమయినా జరిగితే నీవు పట్టుపడకూడదనేకదా నీకది శంకర్ చేతికి ఇచ్చింది?

బడ్గే: నేను చెప్పిన దొరికిపోయే పథకంలో—పొడుగాటిజుట్టు, గడ్డాలతో ఉన్నానుకనుక అతడికి దానిని ఇచ్చాను. (నవ్వు)—నేను ప్రార్థనస్థలానికి వెళ్ళినప్పుడు అక్కడఉన్న గోపాల్‌గాడ్సే, మదన్‌లాల్, కర్కారేలు ముగ్గురిదగ్గరా చేతిబాంబులు ఉన్నవి. వారు వాటిని విసిరితే తనదగ్గరున్నవాటిని విసరమని నేను శంకర్‌కు సంజ్ఞ చేసేవాడిని.

భోపట్కార్: నీవు కుర్రలో చేతిలోపట్టుబడేవేషం ఉన్నదని తోచలేదా?

బడ్గే: నాకావిషయం మొట్టమొదలుగా ప్రార్థనాస్థలంలోనే తట్టింది.

భోపట్కార్: నీవు రివాల్వర్లను కారులో పెట్టి, చేతిబాంబులు సెందుకు తీసుకున్నావు?

న్యాయాధిపతి: అతడు హత్య చేయటానికి వెడుతున్నాడు కనుక వాటిని తీసుకువెడుతున్నాడు కనుక వాటిని తీసుకువెడుతున్నాడు. కర్కారే మొదలైనవాళ్లు చేతిబాంబులు విసరగానే శంకర్‌ను కూడా విసరమని సౌంజ్ఞ చేసేవాడే.

బడ్గే: మత్యకు రివాల్వర్లు అవసరంలేదు చేతిబాంబులతోనే ఆపని పూర్తి అవుతుంది.

భోపట్కార్: చేతిబాంబులే చాలనుకున్నట్లయితే, రివాల్వర్లను ఎందుకు ప్రార్థనాస్థలానికి తీసుకవచ్చావు?

బడ్గే: రివాల్వరు నాకు ఆయుధాలు పంచుకునేప్పుడు తోచలేదు.

బడ్గే క్రాసుపరీక్ష రేపుకూడా జరుగుతుంది.

వార్తాస్వాతంత్ర్య ఒడంబడికలు

రష్యా నిరాకరణ

జనీవా, జులై 26: వార్తాస్వాతంత్ర్యము విషయమై గత ఏప్రిలులో 55 దేశముల సభ్యులు తయారుచేసిన మూడు అంతర్జాతీయ ఒడంబడికలను రష్యా నిరాకరించినదని నేడు ఐక్యరాజ్య సమితివారు ప్రకటించిరి. వార్తలను సేకరించి వివిధ దేశములకు పంపు స్వాతంత్ర్యమును గౌరవించేయుటకును, వార్తలను అందుకొని ప్రజలకు తెలియజేయు స్వాతంత్ర్యమును గౌరవించేయుటకును, అసత్య వార్తలను సరిచేయు అవకాశమును వివిధ ప్రభుత్వములకొసంగుటకును ఈ ఒడంబడికలు ఉద్దేశింపబడి యుండెను.

సోవియటు సహాయ విదేశాంగమంత్రి ఐక్యరాజ్యసమితి కార్యదర్శికి ఒక లేఖ వ్రాయుచు యిట్లు చెప్పెను:- "ఈ ఒడంబడికలు అసంతృప్తికరముగా నున్నవి. ఎందువల్లననగా, అవి భావిష్టు ప్రచారమును, దురాక్రమణలను నిషేధించుట లేదు. జాతివైషమ్యమును, మతవైషమ్యమును, ఒకదేశము యొడల మరియొకదేశము పులిగొల్పు వైషమ్యమును నిషేధించుట లేదు. అబద్ధపు వార్తలను, వికృతమైనవార్తలను అవి నిషేధించుటలేదు. ఒకానొక దేశముయొక్క అధికారములోనున్న విషయములలో జోక్యం కలిగించుకొనుటను అవి నిషేధించుట లేదు. ఈ ఒడంబడిక కొనసంచున్న స్వాతంత్ర్యము వలసదేశములకు విస్తరింపబడి యుండలేదు."

ప్రస్తుత రూపమున ఈ ఒడంబడికలు తమకు అంగీకారము కావని పోలెండు గూడ ఐక్యరాజ్య సమితివారికి తెలిసెను.

అమెరికాలో భారత రాయబారి రామారావు

వాషింగ్టన్, జులై 26: అమెరికాకు భారత రాయబారిగా నియమింపబడిన సర్ బి. రామారావు ఈ వారంలో ట్రూమన్ అధ్యక్షుని కలిసికొని తన యోగ్యతాపత్రములను సమర్పించగలడని తెలుస్తున్నది.

సర్ రామారావు తన కార్యాలయములో పనుల నప్పుడే పరిశీలించుటకు మొదలుపెట్టినారు. అమెరికన్ వార్తాపత్రికలు చాలమటుకు నేడు ఆయన ఛాయాచిత్రములను, గత చరిత్రను ప్రకటించినవి.

అధ్యక్షుడు అమెరికాలో రాయబారి పదవిని విరమించిన తరువాత ఇప్పటివరకూ ఆర్. కె. నెహ్రూ అక్కడి భారత కార్యాలయపు పనులన్నిటినీ చూచుచున్నాడు.

ఆత్మకూరు పేర్కా యిస్కూలు గ్రామంలో కాంగ్రెసు కమిటీని స్థాపించినారు. అధ్యక్షుడుగా ఎల్. శేషగిరిరావు, కార్యదర్శిగా, ఆర్లగడ్డ తిరుపతిరెడ్డిగారు ఎన్నికైరి. గుంటూరు మొహిద్దీన్ పాషాబు కాంగ్రెసు కమిటీలో సభ్యుడుగాచేరి "నేను జాతీయ ముస్లిముగాయుండి భారతదేశపు క్షేమమునకై తోడ్పడుదునని" ప్రమాణము చేసెను.

(రెండవసారి) అది చేతిలోనే ఉంటుంది. కాని చేతిదాంబును ఒకసారి విసిరినతరువాత మళ్ళీ చేతిలో ఏదీ ఉండదు. (నవ్వు)

భోపట్కార్: ఒకవేళ సాధారణమయినా జరిగితే నీవు పట్టుపడకూడదనేకదా నీకది శంకర్ చేతికి ఇచ్చింది?

బడ్గే: నేను చెప్పిన దొరికిపోయే పథకంలో—పొడుగాటిజుట్టు, గడ్డాలతో ఉన్నానుకనుక అతడికి దానిని ఇచ్చాను. (నవ్వు)—నేను ప్రార్థనస్థలానికి వెళ్ళినప్పుడు అక్కడఉన్న గోపాల్‌గాడ్సే, మదన్‌లాల్, కర్కారేలు ముగ్గురిదగ్గరా చేతిబాంబులు ఉన్నవి. వారు వాటిని విసిరితే తనదగ్గరున్నవాటిని విసరమని నేను శంకర్‌కు సంజ్ఞ చేసేవాడిని.

భోపట్కార్: నీవు కుర్రలో చేతిలోపట్టుబడేవేషం ఉన్నదని తోచలేదా?

బడ్గే: నాకావిషయం మొట్టమొదలుగా ప్రార్థనాస్థలంలోనే తట్టింది.

భోపట్కార్: నీవు రివాల్వర్లను కారులో పెట్టి, చేతిబాంబులు సెందుకు తీసుకున్నావు?

న్యాయాధిపతి: అతడు హత్య చేయటానికి వెడుతున్నాడు కనుక వాటిని తీసుకువెడుతున్నాడు కనుక వాటిని తీసుకువెడుతున్నాడు. కర్కారే మొదలైనవాళ్లు చేతిబాంబులు విసరగానే శంకర్‌ను కూడా విసరమని సౌంజ్ఞ చేసేవాడే.

బడ్గే: మత్యకు రివాల్వర్లు అవసరంలేదు చేతిబాంబులతోనే ఆపని పూర్తి అవుతుంది.

భోపట్కార్: చేతిబాంబులే చాలనుకున్నట్లయితే, రివాల్వర్లను ఎందుకు ప్రార్థనాస్థలానికి తీసుకవచ్చావు?

బడ్గే: రివాల్వరు నాకు ఆయుధాలు పంచుకునేప్పుడు తోచలేదు.

బడ్గే క్రాసుపరీక్ష రేపుకూడా జరుగుతుంది.

పండిట్ నెహ్రూకు మదరాసు వీడ్కోలు

చెన్నపట్నం, జులై 27: భారత ప్రధానామాత్యులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు వారి పుత్రిక ఇందిరా గాంధీతో కలిసి నేడుదయం 7 గంటలకు విమానంలో బయలుదేరి ఢిల్లీ వెళ్లిరి. పండిట్ నెహ్రూ చెన్నపట్నంలో మూడురోజులు వివిధ సభల్లో పాల్గొన్నారి.

మీనంబాకం విమానాశ్రయం వద్ద వారికి గవర్నరు దంపతులు, మద్రాసు ప్రధాని, మంత్రులు, ఏరియా కమాండర్ మేజర్ జనరల్ రుద్రగారు, కార్పొరేషన్ మేయరు డా॥ కృష్ణారావుగారు, మద్రాసు ప్రభుత్వోద్యోగులు, సైనికోద్యోగులు, కార్పొరేషన్ ఉద్యోగులు, పోలీసు అధికారులు వీడ్కోలు నిచ్చిరి. పోలీసుశాఖపట్ల నెహ్రూ ప్రశంస

చెన్నపట్నం విడిచి వెళ్లేముందు పండిట్ నెహ్రూ ఈ క్రింది ప్రకటన చేసిరి: "చెన్నపట్నంలో నేనున్న మూడురోజులు నగరాధికారులను పోలీసుశాఖవారికీ పని భారమయింది. రహదార్ల ప్రక్కనూ, సభల్లోనూ బ్రహ్మాండ జనసమూహాలు చేరినందువల్ల వారిని సక్రమ రీతిని వర్తించునట్లు చేయుట కష్టతరమైన పని. అయినప్పటికీ అధికారులు, పోలీసులు అతి సమర్థతతో నిర్వహించినందుకు వారికి నా అభినందనాలు. అయితే ప్రజల సాదరసహకారాలులేనిదే ఇది సాధ్యపడదు. నే వెళ్లినచోటెల్ల ప్రజలు ఆదర్శప్రాయంగా ప్రవర్తించినారు. పోలీసులు ప్రజలు పరస్పర సహకారంతో వర్తించడం చూచి నాకు ఆనందమయింది."

మదరాసు, ప్రజలు పోలీసులు అన్యోన్య సహకారంతో శాంతంగా ప్రవర్తించి పండిత నెహ్రూగారి రాక సందర్భమున కీర్తివంతముగ మెలగినందుకు మదరాసు ప్రధాని అభినందించుచు ఒక ప్రకటన గావించిరి.

తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ నాడార్ కూడా పోలీసుశాఖవారినీ ప్రజలనూ అభినందించుచూ ఒక ప్రకటన చేసిరి.

హిందూ పత్రికా కార్యాలయ సందర్శనం

పండిట్ నెహ్రూ ప్రధాని రామస్వామిరెడ్డిగారితో నేడు మధ్యాహ్నం హిందూపత్రికా కార్యాలయాన్ని సందర్శించిరి. వారికి పత్రికాధిపతులు కె. శ్రీనివాసన్‌గారు తేనీటివిందుచేసిరి. అనంతరం పండిట్ నెహ్రూ ముద్రణాలయాన్ని పరిశీలించిరి.

కాశ్మీరంలో మద్రాస్‌సైనికుల ధైర్యస్థయిర్యాలు

పండిట్ నెహ్రూ ప్రశంస

చెన్నపట్నం, జులై 27: భారత ప్రధానామాత్యులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిన్న సాయంకాలం సెంట్ థామస్ మౌంట్‌లో చేశరక్షణ శాఖాధికారుల సభలో సన్మానం పొందినప్పుడు కాశ్మీర్ యుద్ధరంగంలో మద్రాస్‌సైనికుల ధైర్య స్థయిర్యాలను ప్రశంసించిరి.

సభకు మద్రాసు గవర్నరు దంపతులు పండిట్ నెహ్రూపుత్రిక శ్రీమతి ఇందిరా గాంధీ, మద్రాసుమంత్రులు, ఏరియా కమాండర్ మేజర్ జనరల్ రుద్ర, పలువురు సైనికాధికారులు వచ్చిరి.

మేజర్-జనరల్ రుద్రగారు పండిట్ నెహ్రూను ఆహ్వానించుచూ "సైనికదళాలలో ప్రతి ఒక్కనికీ మిమ్ము గురించి తెలియును. మీకు వారిపట్ల శ్రద్ధ ఆదరణ లున్నవని తెలుసును. ప్రతిఫలంగా అంతరం మా ప్రేమ విశ్వాసాలు సంపూర్ణంగా మీ పట్ల చూపగలము" అని చెప్పిరి. ప్రపంచంలోకెల్ల ఉత్తమ సైన్యమని పేరుపొందిన భారతసైన్యం నూత్న భారతదేశానికి సేవచేసి ఖ్యాతిని నిలబెట్టుకొనగలదని చెప్పిరి.

పండిట్ నెహ్రూ సన్మానానికి సంతసం వెలిబుచ్చుచూ, సైనికులనుగురించి అధికంగా తెలుసుకోవలెనని నిత్యం తాము కోరుచున్నట్లు చెప్పిరి.

"ఈ అద్భుత అసాధారణ భారతావని ఆత్మను సంరక్షించవలెనే యత్నంలో అనేక సంవత్సరాలుగా నిమగ్నుడనై యున్నాను. గత కొన్ని సంవత్సరాలలోమాత్రం, నా యీ సంశోధన దేశరక్షణశాఖలో ప్రవేశించలేదు. ఇదివరకు ఒక సంవత్సరం నుంచి అట్టి అవకాశం లభించింది. నేను వినియోగించుకొనుచున్నాను" అని పండిట్ నెహ్రూ తమ ఉపన్యాసంలో చెప్పిరి.

"ఈ మధ్య సైనిక, నౌకా దళాలకు ప్రజానీకానికీ కొంత సాన్నిహిత్యం కలిగింది, ఇది చాలా ముఖ్యం. ఇదివరలో ఏది ఎట్లు జరిగినా, సైనికదళాలకూ ప్రజానీకానికీ సన్నిహిత సంబంధం ఉండుట అత్యావశ్యకం. ప్రజానీకంలో తామొక భాగమని సైనికదళాలు భావించవలెను. సైనికదళాలు తమలో ఒక అంగమేనని ప్రజలు భావించవలసి యున్నారు. అట్టి పరిణామం సిద్ధించుచున్నందుకు నాకు ఆనందంగా ఉన్నది అని పండిట్ నెహ్రూ చెప్పిరి.

పండిట్ నెహ్రూ సమరవ్యూహాలలో తమకున్న శ్రద్ధాభిలాషలను వ్యక్తపరుచుచూ శాస్త్ర విజ్ఞానాభివృద్ధి అవశ్యమును గురించీ, సమరవిధానాలలో పరిణామం తేవలసిన అగత్యం గురించీ ప్రసంగించిరి.

భారతదేశం నిర్వహించవలసిన కార్యాలలో దేశరక్షణ చర్యలు ప్రధానమని నెహ్రూ చెప్పిరి.

దేశంలో ఐకమత్యం, స్థిరప్రభుత్వం దేశరక్షణ ఏ దేశానికైనా ప్రధానాంశములు. దేశంలో విచ్ఛిన్న శక్తులను అణచి అనుకూల శక్తులను బలపరచవలసియున్నది. ఈ కార్యానికీ, ముఖ్యంగా ఐకమత్య సాధనకూ రక్షణసైన్యాలు ముఖ్య పరికరాలు. భిన్నవిశ్వాసాలు, భిన్నరాష్ట్రాలు, భిన్నమతాలకు చెందినవా గున్నప్పటికీ దేశరక్షక సైన్యాలలో వారి ఐకమత్యం సులభసాధ్యం. సైన్యాలలోని వారే సహకారకృషివల్ల ఐకమత్యంయొక్క సార్థకతను గ్రహించగలరని పండిట్ నెహ్రూ చెప్పిరి.

కాశ్మీర్ సమరంగురించి ప్రసంగించుచూ పండిట్ నెహ్రూ ఇట్లు చెప్పిరి: "నేను కాశ్మీరం వెళ్లినప్పుడు అక్కడ మద్రాసీ సైన్యాలు చేయుచున్న పని చూసి నాకు ఆనందమయింది. అక్కడి చలి అత్యధికంగా ఉన్నప్పటికీ వారు ఆనందంతోనే ఉన్నారు. వారిలో అనేకమంది శీతకాలంలో కాశ్మీరంలో మైదానాలలోతు మంచులో పనిచేసినారు. అచలికితట్టుకోలేకనిలిగినారు. వారు తాము సాధించినదానికి గర్వపడినారు."

తిరువాన్కూరు సోషలిస్టులు నృత్యంతో స్వాగతమిచ్చిరి.

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసుసంఘ సభ్యుల సాధారణ సమావేశం యీనెల 31న సోంపేటలో జరుగును.

అమెరికా యంత్రసహాయం పెట్టుబడి భారతదేశానికి ఇష్టమైనట్లు లభ్యంకావు

పశ్చిమయూరప్ పారిశ్రామికాభివృద్ధి పూర్తిఅయేవరకు వేచివుండవలసిందేనని ఆచార్య రంగాకు మార్షల్ సూచన

లండన్, జులై 26: 'అమెరికా పారిశ్రామిక సంపత్తి, పశ్చిమ యూరప్ దేశముల సంపత్తితో సహా అభివృద్ధిజెందువరకు అమెరికావారి పెట్టుబడి ద్రవ్యము, యంత్రముల కొరకు భారతదేశము వేచియుండవలెను. అని అమెరికా విదేశాంగమంత్రి జార్జి మార్షలు నాతో చెప్పెను.' అని భారతకాంగ్రెసు కార్యవర్గసభ్యుడు ఆచార్య ఎన్. జి. రంగాగారు నేడు చెప్పిరి.

అమెరికా సం॥రా॥ములలో 5 వారములుపర్యటించి ఆచార్యరంగాగారు నిన్న యిచ్చటికి విచ్చేసిరి. ఆగస్టు 1 తే ఆయన ఇచ్చటినుండి భారతదేశమునకు బయలు దేరి వెళ్లను. ఆగస్టు 2 తే రాత్రి ఆయన ఢిల్లీ చేరును.

ఇంగ్లండునుండి బయలుదేరి వెళ్లుటకు పూర్వము రంగాగారు కామన్‌వెల్తు సంబంధముల శాఖ కార్యదర్శి ఫిలిప్ నోల్ బేకర్‌గారిని కలిసికొనును. బ్రిటన్, అమెరికాల విదేశాంగ విధానములనుగూర్చియు, ముఖ్యముగా రష్యా, ప్రాచ్యదేశములయెడల బ్రిటను అమెరికాల వైఖరిని గూర్చియు ప్రపంచశాంతి రక్షణలో భారత దేశము వహింపగల పాత్రనుగూర్చియు తానునోల్ బేకరుతో చర్చించునని ఆచార్యరంగాగారు రాయిటర్ విలేఖరితో చెప్పిరి. అమెరికాలో తాను రంగజాతుల జాతీయసంఘమువారితో సంభాషణలు జరిపెనని రంగాగారనిరి. 1942 సం॥ లో గాంధిమహాత్ముని ఆశీర్వాదముతో స్థాపింపబడి యుండినకలోనియల్, రంగజాతి ప్రజల స్వాతంత్ర్యసమితి కార్యక్రమము, రంగజాతిప్రజల జాతీయసంఘ కార్యక్రమము ఒక్కటేనని ఆయన చెప్పుచు ఈ సమితి కార్యక్రమమును కొనసాగించుటలో భారతీయులు తోడ్పడ సిద్ధముగా నుండిరనిరి.

నేడు ఆచార్య రంగాగారు ఫెన్నార్ బ్రాక్వేగారిని కలిసికొని మాటలాడిరి. బ్రాక్వేగారు యిదివరలో పార్లమెంటు సభ్యుడుగా నుండెనని, ఇటీవల ప్యారిసులో జరిగిన ఆఫ్రికా, ఆసియా, ఐరోపా ప్రజల సభను యేర్పాటుచేసిరని పాఠకులకు తెలిపియే యుండును. యుద్ధమేఘములు కమ్ముకొని వచ్చుచున్న ఈ రోజులలో శాంతి స్థాపనమునకు గల అవకాశములను తాను ఫెన్నార్ బ్రాక్వేగారితో చర్చించెనని రంగాగారు చెప్పిరి. లండనునందలి ఇండియన్ హైకమిషనరుతోను ఫేబియన్ సొసైటీక లోనియల్ బ్యూరో కార్యాలయ శిబ్బందితోను, ఆచార్యుడు సంభాషించెను.

బర్మాలోని భారతీయుల దుస్థితి

ఇండియాప్రభుత్వం జోక్యం చేసుకోవలసిన ఆవశ్యకత

రాష్ట్రజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం

విజయవాడ, జులై 25: ఆంధ్ర రాష్ట్రజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యవర్గం వారు సర్దార్ గౌతు లచ్చన్న (ఎం. ఎల్.. ఏ) గారి అధ్యక్షతను యీనెల 20వ యిక్కడ సమావేశమై యీకింది తీర్మానములు చేసిరి.

బర్మా ప్రభుత్వోద్యోగాలలోను, యితర జాతీయ పరిశ్రమలలోను పని చేయుచున్న భారతీయులను ఆ ఉద్యోగముల నుండి విరమించ వలసిందిగా మూడు నెలల వ్యవధినిస్తూ బర్మా ప్రభుత్వం నోటీసు పంపినదని తెలిసినది. బర్మా ప్రభుత్వం యిటువంటి నోటీసులనే పాకిస్థాన్ మొదలగు హేయమైన పనిచేయుచున్న భారతీయులకు కూడా పంపి తర్వాత ఉపసంహరించుకొన్నది. బర్మా ప్రభుత్వపు యీచర్యవలన బర్మాలోనున్న వేలకొలది భారతీయులు క్లిష్టపరిస్థితులకు లోనైరి. వారు భవిష్యత్తును గురించి ఆందోళన చెందుచున్నారు. వీరిని రక్షించవలసిన బాధ్యత ఇండియా ప్రభుత్వము మీద ఉన్నది. కాబట్టి వీరి విషయమై ఇండియా ప్రభుత్వము తగు చర్యతీసుకొని స్వదేశమునకు వచ్చుటకు వీరికి తగు వసతులు కల్పించి యీ దేశంలో జీవనభృతి కల్పించవలసినదని యీ సమావేశం కోరుచున్నది. బర్మాలో హేయమైన పనులలో ఉన్న భారతీయులను కూడా స్వదేశమునకు రప్పించి ఇండియా గౌరవమును కాపాడవలసిందని కూడ యీ సమావేశం కోరుచున్నది. బర్మా ప్రభుత్వము భారతీయులను వాంఛించినచో వారికి తగురక్షణ ఏర్పాటు జరుగునట్లు ఇండియా ప్రభుర్వం శ్రద్ధతీసుకొనవలెను. బర్మాలోని భారతీయుల పరిస్థితులను విచారించుటకు గాను ఇండియా ప్రభుత్వం వెంటనే ఒక విచారణ సంఘమును నియమించి బర్మా పంపవలెను.

రాజమహేంద్రవరం కాగితం మిల్లును ప్రభుర్వము స్వతంత్రంగా నిర్వహించకుండా కొంతకాలముంది వ్యక్తుల కప్పగించ దలచినట్లు పుకారుగానున్నది. ప్రత్యేక వ్యక్తులకంటె యీ మిల్లు నిర్వహింపబడిన యిష్ట పరిస్థితులు అందరకు తెలిసియే యున్నవి. కాబట్టి ప్రభుత్వము వారు యీ మిల్లును వ్యక్తులకు అప్పగించకుండా స్వతంత్రంగా నిర్వహించవలసిన దని యీ సమావేశం కోరుచున్నది.

నేత పారిశ్రామికుల విచారణసంఘం మాదిరిగానే, పంచవార కార్మికుల విచారణ సంఘమును నియమించి వారికి కలుగు సౌకర్యములు కలుగజేయుటకు పూనుకొనవలెను.

పాపు సుబ్బారావు బిల్లు చట్టముచేయబడి చాల కాలమైనప్పటికీ అందులోని నిబంధనలు మాత్రం అమలు జ

ఇపుడు సరిపోదు.
బాధ్యతలు హెచ్చినకొలది ఎల్లవేళలా ప్రతికావలెను.

రూబీ జనరల్

యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
జీవితము, అగ్ని, నౌక, ప్రమాదములు, ఎయిర్ క్రాఫ్ట్, విమాన ప్రయాణీకులు, మోటార్ బండ్లకు మానవపాత్ర రిస్కుంతీసుకొని వ్యాపారముచేయబడును
హెడ్ ఆఫీసు: 21, కన్నాట్ సర్కస్, న్యూఢిల్లీ.
మద్రాసు ఆఫీసు: 337, తంబుచెట్టివీధి, ఉ. టి.
కోయంబత్తూరు ఆఫీసు: టవర్ బిల్డింగు, వెస్టర్న్ హార్బర్ రోడ్.
తమిళనాడు ఆఫీసు: 17, చిన్నక్కడై వీధి, పెప్పాడుపం పోస్టు, తిరుచ్చినాపల్లి.
సీలోనుకు చీఫ్ ఏజంట్లు: చిదంబరం & కో, పోస్టుబాక్సు నెం. 374, మహనూర్ బిల్డింగు, మెయిన్ వీధి, కొలంబో.
ఆంధ్రజిల్లాంకు చీఫ్ యేజంటు: శ్రీ పి. హెచ్. వి. రామదాస్, గవర్నరుపేట, విజయవాడ.

కావలెను

చంద్రగిరి (చిత్తూరుజిల్లా) లో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్యూట్ పండర్లు కావలెను. వివరములకు: మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు.

మేనేజరు.

అమ్మకం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి

మనుష్యుల కేశములు, రంగువేసి సవరములుగ చక్కగ కట్టబడునవి, తిరుపతి దేవస్థానం ఆఫీసువద్ద 5-8-1948 తేది మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలంలో అమ్మబడును. పాడవలచినవారు వేలాంపద్ద పాట పాడుటకు రు. 100/ లు డిపాజిట్ కట్టవలెను. ఆఫీసు పనివేళలలో తిరుపతి దేవస్థానం ఆఫీసులో సరకును పరీక్షించుకొనవచ్చును.

(సం) బి. వీరాస్వామినాయుడు,
కమిషనరు.
తిరుపతి, 20-7-1948.

శ్రీ వాణీ ట్యుటోరియల్ కాలేజి

రాజమండ్రి.

గతఇరవైఏండ్లనుంచి మెట్రిక్, ఎస్.ఎస్.ఎల్.సి. ఇంటర్, బి. ఏ. పరీక్షలకు తర్ఫీదుచేయుచున్న విద్యాసంస్థ. చాగంటి మల్లికార్జునరావు.

బెనారెస్ మెట్రిక్ పరీక్షలు

ఈ పరీక్షలుపోవు విద్యార్థులకు అన్నిపార్శ్వ విషయములోను క్లాసులు ప్రారంభింపబడినవి.

చతుర్వేదుల మల్లికార్జునరావు,
ప్రిన్సిపాల్. ఆంధ్ర ట్యుటోరియల్ కాలేజి,
రైలుపేట, గుంటూరు.

త్రివేణి భూతి

మూర్ఛ ఉన్మాదములకు సిద్ధౌషధము. దీనిని వాసన చూస్తే తుమ్ముతో పురుగులు బైటపడి, వ్యాధి నిమ్మళించును. జాబులు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయవలెను.

SRI MAHATMA AVADHUT BABA
DANDAK BAN P. O. CHITRAKOT (U.P.)

సవరణ

ఆంధ్ర దినపత్రిక 22-7-48 తేది 6-వ పేజీ 3-వ కాలము అడుగున "జాన మూలయ్య" సంతకముతో ప్రచురింపబడిన ప్రకటనలో, సంతకమువద్ద "9-7-48" తేది గూడ కలిపి చదువుకొనవలెను.

'ప్రజలను ధర్మనిరతుల చేయుట అవసరము'

సనాతన సభలో ప్రముఖుల ప్రసంగములు

విజయవాడ, జులై 21: శ్రీ సనాతన ధార్మిక యువజనసంఘ అష్టమవార్షికమహాసభ సాహిత్య శిరోమణి, విద్వాన్ శ్రీ భాగవతుల కుటుంబశాస్త్రిగారి అధ్యక్షతను నిన్ననిచ్చట జరిగెను.

వివిధ ప్రాంతములనుండి వేద, సాహిత్య తర్క వ్యాకరణ పండితులు, కవులు శాస్త్రజ్ఞులు పలువురు సభకు విచ్చేసిరి.

బ్రహ్మశ్రీ కుప్పా లక్ష్మీనరసింహగారు విచ్చేసిన వారికి స్వాగతమిచ్చుచూ, భారత పూర్వ సాంప్రదాయములను పునఃప్రతిష్ఠించుటకు ప్రయత్నములుచేయుట, అందు మూలకముగా ప్రజలను ధర్మనిరతులుగాజేసి దేశక్షేమము, మానవ కళ్యాణమునకు పాటుపడుటయే ఈసంఘపు ఆశయమనియు, అందుకు అందరు చేయూత నీయవలయునని కోరిరి.

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు, సనాతనము అనగా నిత్యము అని అర్థము. సనాతన ధర్మములు, మతము, కట్టుబాట్లు పోవుచున్నవని మనము ఆదుర్దా పడుచున్నాము. అవి యెవరు రద్దు చేయలేదు. మనమంతా కూర్చొని పోతున్నవంటే లాభమేమి? మన శాస్త్రజ్ఞానము ప్రస్తుత కాల పరిమాణమునకు సమన్వయించుకొని మనముకూడా ప్రచారముచేసి, ప్రజా సభలకుపోయి ప్రజలను ధర్మనిరతులను చేయుటకు, సంస్కృత వాఙ్మయమును రక్షించుటకు, వేద ధర్మములను ప్రచారము చేయుటకు, ప్రజలకు ఆధ్యాత్మికదృష్టి అలవర్చి, ధర్మాచరణ పద్ధతులద్వారా దేశక్షేమకరములగు శాసనములు చేయించి భారతదేశ పూర్వ ఔన్నత్యమును తిరిగి ప్రతిష్ఠించుటకు పని చేయవలయును. అని ఉపన్యసించిరి.

జటావల్లభులపురుషోత్తంగారు, మనలో చాలామందిధనాపేక్షగలిగి స్వార్థపరులయినందుననే వేదధర్మములు మాటుసడినవి. శాస్త్ర, తర్క, వ్యాకరణ బోధనాశిక్షణాలయములు పెట్టి ఉచిత శిక్షణ యిస్తాము రమ్మన్నా విద్యార్థులు వచ్చుటలేదు. సంస్కృతభాషలోయున్న శాస్త్రములను తర్జుమాచేసి ప్రజలకు అందుబాటులో వుండునట్లు పండితులు చేసిన, ప్రజలే సంస్కృతభాషను రాజభాషగా చేయవలయునను మన ఆందోళనకు సర్వవిధముల సహాయకారులగుదురు. గాంధిమహాత్ముని అహింస, ధర్మనిరతిల్ల మనలను మేలుకొలిపి తిరిగి స్వాతంత్ర్యము పొందుటకు అర్హులనుగా చేసినాడు. మనము స్వతంత్రులమయినాము. తిరిగి మన పూర్వ వాఙ్మయము భాష, ధర్మములు, ఆచారములు, వృత్తులు పునరుద్ధరించుకొని మన విజ్ఞానమును వివిధ దేశములకు అందించి ప్రపంచ ఉద్ధరణకు మార్గదర్శులము కావలయును. గాన ప్రజాపరిషత్తువారు శాస్త్రకారులను కవులను, వేదధర్మముల నెరిగిన పండితులను సమావేశపరచి భాష, వాఙ్మయము, సాంప్రదాయములు ఏ విధముగా నూతన రాజ్యాంగములో నుండవలసినది నిర్ణయించవలెను. సంస్కృతమే రాజభాషగా చేయవలెను. ఇందుకు అందరు తగిన కృషి చేయవలెను. అని ఉపన్యసించిరి.

శ్రీ జమ్ములమడక మాధవరామ శర్మగారు సంస్కృత భాష ఎందుకు రాజభాష చేయవలసినది వివరించుచు ఉపన్యసించిరి. భారతదేశ రాజభాషగా సంస్కృతము లేనివాడు భారతదేశము, భారతీయులు భారతసంస్కృతి, విజ్ఞానమనని చెప్పకొనుట హాస్యాస్పదము అనుచనిరి.

అధ్యక్షుడు ఉపన్యసించుచు, పూర్వ రాజనీతి, రాజ్యాంగము ఏవిధముగా ఉన్నది ప్రస్తుతము ఏవిధముగా ఉన్నది వివరించిరి. పట్టాభిగారు నిజమైన సోషలిజం పూర్వము మన దేశములో ఉండేది అని చెప్పిరి. ఆ సోషలిజమును తారుమారుచేసి ఆచరణలో వేరువిధముగా పెట్టినందున ద్వేషములు పెరిగి దేశము పాడైనది. పార్టీలు, కలహములు పెరిగినవి. యివిఅన్ని పోవలయునన్న ఎప్పటికైనా ప్రాచీన పరిపాలనావ్యవస్థయే తిరిగి ప్రతిష్ఠించవలెనని రాజ్యాంగవేత్త డాక్టరు పట్టాభిగారు చెప్పినారు. ఏప్రభుత్వమైనను ఎవరి ధర్మములను వారు నిర్వర్తించుకొనుటకు అభ్యంతరము చెప్పరూడదు. పండితులు, కవులు, వేదశాస్త్రజ్ఞులు ధర్మనిరతి ప్రజలలో గలుగుటకు, సంస్కృత భాష రాజభాష అగుటకు ప్రయత్నించవలెనని చెప్పిరి.

ధర్మపురి శేషగిరిశర్మగారు కార్యదర్శి నివేదికలో యిప్పటివరకు జరిగిన సంఘాభివృద్ధి, ప్రచారము, సభలు, శాస్త్రపోటీ పరీక్షలు, విరాళములు ఇచ్చిన దాతలపేర్లు చదివి ప్రజలంతా విరాళములు నిచ్చి ధర్మనిర్వహణకు తోడ్పడవలయునని కోరిరి.

పోటీ పరీక్షలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, డబ్బు, శాస్త్రముల పుస్తకాల రూపేణ యిచ్చిరి.

సభికులకు శ్రీ త్రిలింగ విద్యాపీఠ పక్షమున శ్రీ చుండూరు వెంకటరెడ్డిగారు అతిథ్యము నొసంగిరి.

ఆహ్వానసంఘాధ్యక్షుల అభివందనములతో సభ ముగిసెను.

స్వాతంత్ర్య దినోత్సవం

రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, జూలై 23: ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఓబుల రెడ్డిగారు ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవములు జరుపుకొను విషయమై ఈ దిగువ ప్రకటన చేసిరి: "ఆగస్టు 15 వ తేదీ మన రాజ్య మంతరించి, మనం స్వతంత్రులమైన పర్వదినం. అందుచేత మన జాతీయ పర్వదినాలలో ఆగస్టు 15 తేదీ ముఖ్యమైనదిగా పరిగణించాలి. ఈ సంవత్సరం స్వాతంత్ర్య ప్రభవ వార్షికోత్సవం విషాద వాతావరణములో జరుపబోతున్నాము. పూజ్య బాపూజీ యీ నాడు లేడు. పైగా దేశములో చాల కల్లోలపరిస్థితు లేర్పడి ఉన్నాయి, అన్నిటికంటే తీవ్రమైన పరిణామం కమ్యూనిస్టుల అరాచక చర్యలు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టుల ఉపద్రవం కాక, హైద్రాబాదు పరిస్థితి విషమించడంతో శాంతిభద్రతల కవాయం వాటిల్లుతున్నది. స్వాతంత్ర్యం లభించిందన్న సంతోషంతో మనమీదవున్న బాధ్యతను విస్మరించరాదు.

ఆగస్టు 15 వార్షికోత్సవాన్ని జరిపేందుకు కాంగ్రెసు సంఘాలు ఒకవారం రోజులు ముందుగనే సన్నాహాలు చేసి, కార్యక్రమం నిర్ణయించలి. గ్రామాల్లోని కాంగ్రెసు సంఘాలు కొన్నిగ్రామాలకు కలిపి వొక కేంద్రం యేర్పరిచి ఆగస్టు 15 న ప్రముఖ నాయకులచేత ఉపన్యాసాలిప్పించడానికి, యేర్పాటుచేసి వీధులకు అన్నదానంకై విరాళాలు సేకరించాలి. ఆగస్టు 9 నుంచి వొకవారంవరకు కాంగ్రెసువర్కర్లు కాంగ్రెసు ప్రచారంచేస్తూ నిర్మాణకార్యక్రమం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలి. కాందిశీకుల సముద్ధరణకు, గాంధీ జాతీయ స్మారకనిధికి విరివిగా విరాళాలు వసూలుచేయడంలో శక్తినంచనలేని కృషిచేయడం అత్యావశ్యకం.

"భారతప్రయుక్తరాష్ట్రవిభజన త్వరలోనే జరుగగలదు. యీ స్వాతంత్ర్య దిన సందర్భంలో కాంగ్రెసువాదులందరు ఆంధ్రరాష్ట్రంనుకుంచిన విరాలు సేకరించవలె. మనకు చెందవలసిన భూభాగాలేవో ప్రజలకు కాంగ్రెసువాదులే సందర్భంలో స్పష్టీకరించాలి. ప్రజలు ఈ ఉత్సవాన్ని కోలాహలంలేకుండా జరపాలి. పుర వీధులు, గృహాలు, జాతీయపతాకలతో కన్నుల పండువుగ అలంకరించాలి. ఉదయాన్నే జాతీయగీతాలాపనలతో జాతీయ పతాకం ప్రతిష్ఠించాలి. తర్వాత పూలేగింపులు, ఏలైనచోట్ల యువకుల హోంగార్డుల, కాంగ్రెసు సేవాదళంవారి విన్యాసాలు జరపవలెను. నిర్మాణ కార్యక్రమంలో యేదో ఒక భాగం నిర్వహించడం ముఖ్యం. సాయంత్రం బహిరంగసభల్లో జాతీయసమరాల్లో ప్రాణాలు అసువులర్పించిన వీరుల సంస్మరణజరగాలి. కాంగ్రెసు వాదులు దేశం శాంతిభద్రతలు కాపాడ్డానికి, త్యాగాలు చేయడానికి, తమసేవ నర్పించడానికి దీక్ష వహించే ప్రమాణం స్వీకరించవలెను."

'నందిగామ తాలూకాలో పాఠశాలలసంఖ్య పెంచాలి

నందిగామ, జులై 25: నందిగామ తాలూకాలో ప్రస్తుతమున్న రెండు ఉన్నత పాఠశాలలు చాలవు కాబట్టి, అదనంగా కొన్ని పాఠశాలలసేర్పాటు చేసి యిక్కడి నిరక్షరాస్యతను నిర్మూలించవలసిందిగా ప్రభుత్వమును కోరుచూ మొన్న యిక్కడ శ్రీమతి సూర్యదేవర అన్నపూర్ణమ్మగారి అధ్యక్షతను జరిగిన తాలూకా కాంగ్రెస్ సాధారణ సమావేశంలో తీర్మానించిరి. బాపూజీ మరణమునకు సంతాపము తెలియజేసిరి. జమీందారీ రద్దుబిల్లులో సెలక్టుకమిటీ చేసిన సవరణలపట్ల అసమ్మతి తెలియజేయుచు, రాష్ట్ర రైతుకాంగ్రెస్ సూచనలను ఆమోదించవలసిందని కోరిరి. పశ్చిమకృష్ణాకాంగ్రెసు సభ్యులు సల్లపాటి వెంకట్రామయ్యగారిని వెంటనే విడుదలచేయవలెను. రాష్ట్ర కాంగ్రెస్, ప్రోగ్రెసివ్ కాంగ్రెసువారి చర్యలను అరికట్టవలెను. అని తీర్మానించిరి.

మాచవరం అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వసహాయం

నిడుబ్రోలు, జూలై 22: మాచవరంలో యిటీవల సంభవించిన అగ్ని ప్రమాదంవలన నష్టపడినవారికి ఒక్కొక్క కుటుంబమునకు రు 14 చొ॥ మొత్తం రు 952 ప్రభుత్వంవారు పరిహారంగా యిచ్చిరి.

కొత్తపాలెంలో 9 మంది మరణం

నిడుబ్రోలు, జులై 23: ఇక్కడకు సమీపంలోనున్న కొత్తపాలెం గ్రామములో కలరా వ్యాపించి యున్నది. ఇంతవరకు 20 మందికి తగిలి 9 మంది మరణించిరి. వ్యాధి నివారణకు ఆరోగ్యశాఖవారు తీవ్రంగా కృషిచేయుచున్నారు. (స్వ.వి.)

నిరూపితమైన చికిత్స 'పాలుడ్రైన్'

క్రొత్త సూక్ష్మ

మలేరియాను నివారించి

మీ యింటిని కుటుంబమును కాపాడును జ్వరము తగ్గేవరకు ప్రతిరోజు మూడుబిళ్లలు "పాలుడ్రైన్" తీసుకొన్నయెడల, మలేరియా శీఘ్రమే అంతరించును. ఇంత అమోఘమైన చికిత్స ఉన్నప్పటికీ మీ కుటుంబములో ప్రతివారు ప్రతి మూడు రోజులకు ఒక బిళ్ల వంతునగాని, వారానికి మూడు బిళ్ళలవంతునగాని తీసుకొని మీ కుటుంబక్షేమమును కాపాడుట శ్రేయస్కరము.

ఒకటి 100 బిళ్లలు రు 3/-లు (లోకల్ టాక్సు అదనము)
గవర్నమెంటు డిపార్టుమెంట్లు, ఆస్పత్రులు, ఎక్కువమంది కార్మికులు గల సంస్థలకు ప్రత్యేకధరలు.

'పాలుడ్రైన్' వాడిన తరువాత వికటించదు. చర్మమునకు హానిచేయదు.

మలేరియా నుండి రక్షణకు 'పాలుడ్రైన్' చూచి, కొనండి.

ఈ దేశములో మలేరియా వల్ల సగటున సాలుకు 10,00,000 మంది మరణించుచున్నారు. మలేరియా జ్వరముతో సాలుకు 100,000,000 మంది బాధపడుచున్నారు. ఈ అంకెలను తగ్గించుటకు "పాలుడ్రైన్" ఉపయోగింపవచ్చును. "పాలుడ్రైన్" తీసుకొని, మీ ఆరోగ్యమును కాపాడుకొనుచు, మీ దేశసౌభాగ్యానికి తోడ్పడండి!

ICI ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.,
కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్, న్యూఢిల్లీ, కాన్పూర్, కరాచి, రంగూను, కొలంబో.

PH. 17

కారులను తయారుచేయు పెద్ద కంపెనీలు దీనినే ఇప్పుడు ఉపయోగించుచున్నవి



ఎందుచేతనంటే:-

తదితరమగు టైరు ఏదైనను ఇంత క్షేమకరముగాదు!
యీ ఫైర్‌స్టోన్ టైరుమీద జారకుండుటకు త్రత్యేకమగు రబ్బరు వారలు, రోడ్డును తాకియుండు భాగము ఎక్కువ వైశాల్యము, కలిగియుండుటచే జారకుండుటకు మిక్కిలి రక్షణ యుక్తమైనది.

తదితరమగు టైరు ఏదైనను ఇంత సౌఖ్యప్రదముగాదు!
సూపర్ బెలూన్ టైరులో గాలిపరిమాణము ఎక్కువగాను, గాలి ఒత్తిడి తక్కువగాను (24 పౌనులు మాత్రమే) యుండుటవలన ఎగుడు దిగుడు ప్రదేశములమీద తేలికగా దొర్లును. అందుచే మీకుగాని కారుకుగాని కదిలింపులు లేక సౌఖ్యముగా వుండును.

తదితరమగు టైరు ఏదైనను ఇంత పొదుపుగాదు!
యీ టైరు ఎక్కువమైళ్ళు ప్రయాణపు వున్నితమాత్రమేగాక ఖర్చులనుగూడ తగ్గించును. కారుకు కదిలింపులు స్వల్పముగా కలుగుటచే, గేరుతక్కువబోరలు తగ్గి, మరమ్మతులిల్లాడు తక్కువగును.

తదితరమగు టైరు ఏదైనను ఇంత అందముగాఉండదు!
సూపర్ బెలూన్‌యొక్క తెలుపు అంచులు చూచుటకు ఆకర్షణీయమై కారుయొక్క అందమును పెంపొందించును. యీ కారణముచేతనే కార్లను తయారుచేయు సుప్రసిద్ధులగు కంపెనివారు వారి క్రొత్త మోడెల్సుకు యీ టైర్లనే ఉపయోగించుచున్నారు.

సూపర్ బెలూన్

5.50—15	6.40—15	5 K	24 పౌనులు
6.00—16	6.70—16 6.70—15	4.00 E 5 K	24 పౌనులు 24 పౌనులు
6.50—15	7.10—15	5.00 E	24 పౌనులు
6.50—16	7.60—16 7.60—15	5 K 6 L	24 పౌనులు 24 పౌనులు

మొదటగా యింకా ఫైర్‌స్టోన్

బెంగాల్ నాగపూర్ రైల్వే

రాయపూర్ - విజయనగరము సెక్షనుమీదుగా
గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ట్రైయినులను మరల్చుట

1. ఈ రైల్వేపై 1948-వ సంవత్సరము ఆగస్టు 1-వ తేదినుండి గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ట్రైయినులు దిగువ చూపిన రిజైజుడు షెడ్యూలు ప్రకారము నడచును:-

	నార్తు బౌండ్ ఎక్స్‌ప్రెస్.		సౌత్ బౌండ్ ఎక్స్‌ప్రెస్.	
	11-55 చేరుట 12-20 వదలుట	సింహాచలం (నార్తు)	వదలుట 13-10 చేరుట 12-45	
లంచ్	13-12 చేరుట 13-42 వదలుట	విజయనగరము	వదలుట 11-30 చేరుట 11-00	లంచ్
సాయంత్రపు టీ	16-23 చేరుట 16-43 వదలుట	రాయగడ	వదలుట 08-20 చేరుట 08-00	టీ
డిన్నర్	20-21 చేరుట 20-51 వదలుట	కొంతబంజి	వదలుట 03-54 చేరుట 03-34	
	00-53 చేరుట 01-28 వదలుట	రాయపూర్	వదలుట 00-05 చేరుట 23-45	
	03-30 చేరుట 03-50 వదలుట	జోంగర్‌ఘర్	వదలుట 21-56 చేరుట 21-36	
	05-05 చేరుట 05-20 వదలుట	గోండియా	వదలుట 20-00 చేరుట 19-30	డిన్నర్
టీ	08-00 చేరుట	నాగపూర్	వదలుట 16-48	

2. ఈ ట్రైయినులు వాల్తేరు బెల్లకుండా సింహాచలము నార్తు స్టేషనుమీదుగా నడుపబడును.

ఈ క్రొత్త టైముల ప్రకారము యీ రైల్వేపై 31-7-1948 తేదినుండి నాగపూర్, మద్రాసులను వదలు సౌత్ బౌండు, నార్తు బౌండు ఎక్స్‌ప్రెస్ ట్రైయినులు నడుపబడును.

3. పై కారణముల్ల దిగువ ట్రైయినులు, కొద్దిగా రిజైజుచేసిన షెడ్యూలు ప్రకారము, దిగువ చూపినట్లు 1-8-48 తేదినుండి నడచును.

(a) నెం. 21 డౌన్ మద్రాసు - కుర్దా రోడ్డు ప్యాసింజరు వాల్తేరునుండి 00-20 గంటలకు లేదా ప్రస్తుతము కన్న 40 నిమిషములు ఆలస్యముగ బయలుదేరి కుర్దా రోడ్డు మధ్యాహ్నము 12-35 గంటలకు చేరును. ఈ ట్రైయినుకు కుర్దా రోడ్డువద్ద నెం 5 డౌను పూరి - పూరా ప్యాసింజరుకు నాపడావద్ద నెం 128 ఆప్కర కనెక్షను యికముందు వుండదు.

(b) నెం. A అప్ కుర్దా రోడ్డు - పూరి మఱియు నెం 21 రు డౌన్ ట్రైయినుతో కనెక్షను వుండుటకుగాను కుర్దా రోడ్డునుండి 13-15 గంటలకు అనగా ప్రస్తుత టైముకు 45 నిమిషములు ఆలస్యముగా బయలుదేరును.

(c) నెం. 22 అప్ కుర్దా రోడు - మద్రాసు ప్యాసింజరు (ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే 32) వాల్తేరునుండి 6-50 గంటలకు అనగా యిప్పటికన్న 10 నిమిషములు ముందుగా బయలుదేరును.

(d) నెం. 3 డౌన్ మద్రాసు - కలకత్తా మెయిలు వాల్తేరునుండి 1-25 గంటలకు అనగా యిప్పటికన్న 10 నిమిషములు ఆలస్యముగా బయలుదేరును.

4. పై మార్పుల వివరములు ఆయా స్టేషను మాస్టర్లనుండి తెలిసికొనవచ్చును.

ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజరు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G.T. Madras.